UNIVERSAL LIBRARY
OU_204886
UNIVERSAL LIBRARY

OUP—23—4-4-69—5,000.

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T82/S53V Accession No. T4055

Author శివం.

Title వెంకషరూలు.

This book should be returned on or before the date last marked below.

# వారసురాలు

[ నాటకం ]

"శివం"

దేశికవితామండలి
విజయవాడ-2

దేశీ ప్రచురణ
ప్రథమ ముద్రణ
మే — 1952
భారత ముద్రణాలయం
— విజయవాడ
రూపాయి పావలా

సంపాదకులు:
బొందలపాటి శకుంతలాదేవి
శివరామకృష్ణ

## పాత్రలు.

| | | | |
|---|---|---|---|
| నారాయణరావు : | డాక్టరు. | వయస్సు | 50 |
| రాధమ్మ : | అతనిచెల్లెలు, వితంతువు. | ,, | 45 |
| రమ : | అతనికూతురు | ,, | 20 |
| సుందరం : | రమప్రేమికుడు. | ,, | 25 |

## ఆ ధా ర ం

హెన్రీజేమ్సు నవల 'వాషింగ్టన్ స్క్వేర్'ను అనుసరించి గోయెట్జ్‌చే వ్రాయబడిన 'హీరెస్' అనే నాటకం.

# వారసురాలు.

## [మొదటి అంకం]

[డాక్టర్ నారాయణరావుగారి డ్రాయింగ్ రూమ్. మధ్యగా వక గుండ్రటిబల్ల, దానిచుట్టూ నాలుగు కుర్చీలు. గదిగోడలను ఈన్‌స్టిన్, రే, నెహ్రూ ఫొటో లుంటాయి.

సమయం: వేసవిలో వక సాయంత్రం. ఒకరి కొకరు ఎదురెదురుగా కుర్చీలలో రాధమ్మ, సుందరం కూర్చుని వుంటారు.

రాధమ్మ వయస్సు నలభయి వుంటాయి. జుట్టు అక్కడక్కడ నెరసివుంటుంది. బలిష్ఠంగానే వున్న వక వితంతువు. కండ్లకి రోల్డు గోల్డు ఫ్రేముజోడు.

సుందరం అందమైన యువకుడు వయస్సు సుమారు పాతికమాత్రము. ఖరీదైన దుస్తులు. Aristocratic లక్షణాలు. తెరలేచేసరికి రాధమ్మనవ్వుతూ]

రాధమ్మ: నువ్వేమైనా అనుగాని, పాపం రంగారావుని మాత్రం హేళనచెయ్యకు- ఎంతచెడ్డా మీబంధువు!

సుందరం; మీపరిచయ భాగ్యం కల్గించినందుకు నేనాతని కృతజ్ఞుణ్ణే అనుకోండి. అయితే—

రాధ: ఊఁ. అయితే— తర్వాతేమిటి?

సుంద: పోనిస్తురూ ఏమీలేదు. రమ వస్తుందా యిప్పుడసలు?

రాధ: ఎందుకు రాదోయి. లేసులకోసం బజారుకెళ్ళింది. ఈ పాటికివచ్చేస్తూవుంటుంది. కూర్చో ఏమిటా ఆదుర్దా?

సుంద : అన్నట్లు నేను క్రిందటిసారిచ్చిన పుస్తకాల్ని చదివిందా ? ఎట్లావున్నాయందేం ?

రాధ : ఓ. చదివింది. చాలా బావున్నాయనికూడా అన్నది.

సుంద : వాట్నిచూసి వాళ్ళ నాన్నగారేమన్నారు?

రాధ : అంటే!

సుంద : డాక్టరుగారు వాటినిచూసి తిట్టలేదుకదా అని అడుగుతున్నా.

రాధ : తిట్టడమెందుకూ పనిలేకనా. అసలు వాడు దానిగదిలోకే వెళ్ళడు.

సుంద : ఓ. అట్లానా. (ఆగి....ఏదో ఆలోచిస్తూ) బజారునుంచి అట్లా మీ రమ ఏ స్నేహితుల యింట్లకైనా వెళ్ళి వుండదుగదా?

రాధ : అయ్యోరాత? దానికి స్నేహాలుకూడానా! ఎంతోమంది దాని స్నేహం చేసుకుందామనుకున్నా అది అవకాశమిస్తేనా?

సుంద : నిజమేననుకోండి. కాని నేనన్నాఅంతగా యిష్టమున్నట్లు కన్పించదేమిటి రమ?

రాధ : [కొంచెంగాభరాగ] ఛ! ఛ! ఇష్టంలేకపోడమేమిటి.... దానిస్వభావమే అంత.

సుంద : ఆమెవుద్దేశమేమిటో గ్రహించలేకుండా వున్నానింత వరకు.

రాధ : ఎన్నడూ మగవాళ్ళతో చనువుగా తిరిగిఎరుగదు, యింత చదువు చదివినా, ఆఖరికి వాళ్ళనాన్నతో కూడా అంతే. కాస్త నాదగ్గిరే మనస్సిచ్చి మాట్లాడుతుంది.

సుంద : నిజంగా! అయితే నన్నుగురించి ఎప్పుడూ ఏమీ అన లేదూ ఆమె !

రాధ : ఏమంటుంది? నువ్వంటే ఆమెకి సదభిప్రాయం వుందని చెప్పగలను. అంతే.

సుంద : అదేచాలును. అయితే యిదే వుత్తరాదిన అయితే ఆమె స్థానంలోవున్నపిల్లకి ఏజమీందారుతోటో వివాహం అయి పోయేదీపాటికి.

రాధ: [ఆనందంతో] జంమీదారుతోటే? నిజంగానే? [ఏదోగుర్తు కొచ్చినట్లు] కాని మానారాయణకి నచ్చవద్దూ. ఉహూ. అలా ఆస్థులుచూచి యిచ్చేటట్లయితే ఏనాడో మా రమకి వివాహం అయిపోయివుండేది.

సుంద : అయితే డాక్టర్‌గార్ని గురించి కాస్తచెప్పండి....ఆయన సంగతేం అర్థంకాకుండా వుంది. ఆయనకి యీసంగీతం, సినిమాలు, చిత్రలేఖనం యిట్లాంటివంటే ఏమైనా యిష్టమేనా అసలు.

రాధ : అతనికా? ఆఁ పేషంట్లే లోకం.

సుంద : నాలాంటివాడికి ఆయనతో మాట్లాడటం చావు యాతనే అయితే.

రాధ : ఆతన్ని కనక కాస్త అర్థంచేసుకో గలిగేవంటే ఆబాధేం వుండదులే; చాలా సరదాగా మాట్లాడతాడు.

[సైడ్‌వింగ్‌లో చెప్పుల చప్పుడువిని రాధమ్మ సుందరంని హెచ్చరిస్తుంది ...రమ వస్తూన్నట్లు]

రాధ : రమా! నువ్వేనా అక్కడ?

రమ : (అవతలనుంచే) నేనే అత్తయ్యా.

రాధ : నీకోసం మీస్నేహితు డొచ్చేడమ్మా!

రమ : [లోపలనుంచే] ఒస్తున్నా. (రమప్రవేశిస్తుంది. వయస్సు 18 వుంటాయి. అందం సాధారణంగా వుంటుంది. దుస్తులు మాత్రం ఖరీదైనవి.) మీరా? నమస్కారం.

సుంద : నమస్తే! ఇకమీరు రారేమొ అనుకుంటున్నా.

రమ : ఎందుకురాను? ఇక్కడేగా నేనుండేది.

[రాధమ్మ లేచి నిలబడుతుంది ఏదో గుర్తుకొచ్చినట్లు]

సుంద: (నవ్వుతూ) ఆసంగతి తెలుసు కనకనే యిప్పటివరకు యిక్కడే కూర్చున్నా.

రమ : [ఏంమాట్లాడాలో తెలియక నిలబడిపోతుంది అమాయ కంగ.]

రాధ : కూర్చో అమ్మా, కూర్చో. అతనుపంపినపుస్తకాలు చదవ డం అయిందేమోనని అడుగుతున్నాడే!

రమ : (కూర్చుని) ఓ. అవ్వా! చదివేసేను. Thanks ఇచ్చెయ్యమంటారా?

సుంద : ఫర్వాలేదు తర్వాత యిద్దురుగాని. అన్నట్లు మీతో కిందటిసారి ఓ పాటని గురించి చెప్పేను చూడండి, అది కనపడింది. [కోటుజేబు వెతుక్కుంటూ వుంటాడు.]

రమ : కనపడిందన్నమాట!

సుంద : [రాధమ్మవైపుచూచి] సార్! బయట పత్రిక మరచి పోయా—అందులో వున్నట్లుంది. తెస్తా, వుండండి (లేచి వెళ్తాడు కుడివైపుకు)

రాధ: నువ్వేదో వకటి మాట్లాడుతూండు. నేను వంటింట్లో పని చూసుకుని యిప్పుడే వస్తా [రమ అమాయకంగ, లేచి నిలబడు తుంది టక్కున]

రమ . మాట్లాడటం? నువ్వువుండు. నా కేంచేతవును?

రాధ : (చిరునవ్వుతో) నువ్వేమీ మాట్లాడనక్కరలేదులేవే.... 'ఊ' కొడుతో కూర్చో ....అతనేమాట్లాడుతూంటాడు.... నేనిప్పుడే వచ్చేస్తాగా.

[ఇంతలో సుందరం చేతిలో వకపత్రిక, వకకాగితం పట్టుకుని తిరిగి వస్తాడు.]

సుంద : రాత్రే 'కాపీ' చేశా దీన్ని (రమవైపే చూస్తూ) ఈకంటి మీద ఒక్కక్షణంకూడా కునుకులేదు అంటేనమ్మండి.

రాధ : పనంతా అట్లాగే వుండిపోయింది ఎక్కడిదక్కడే—ఇప్పుడేవస్తా (ఇద్దరివైపుచూసి ఎడమకు వెళ్ళిపోతుంది.)

సుంద : రమా! నేనిక్కడికి వస్తానని తెలిసే కదూ బయటికి వెళ్ళిపోయేవు?

[కుడివైపుకు నడుస్తూంటుంది రమ. వెనకే సుందర్ నడుస్తూంటాడు.

రమ : [ఆగిపోయి] అవును.

సుంద : ఏం? నన్ను కల్సుకోడం యిష్టంలేదా? నిజంచెప్పు రమా?

రమ: [మాట్లాడదు]

సుంద : (నవ్వుతూ) నేనంటే చిరాగ్గావుంది కదూ?

[రమ వెనక్కి తిరిగి, అతన్ని దాటివచ్చి టేబిలు దగ్గర ఆగుతుంది.]

రమ: ఉహూఁ [తలత్రిప్పుతుంది.]

సుంద: నా ప్రవర్తన చాలా అసహ్యంగవుంది. అవునా?

రమ: ఏమో నాకు తెలియదు. నా మనస్సేమీ పనిచేయటంలేదు.

సుంద: [నవ్వుతూ] నీమనస్సేమీ పనిచేయడం లేదంటే, నన్ను గురించి నువ్వేదో ఆలోచిస్తూన్నావన్నమాట. నేను కోరేది అదే రమా,

రమ : చాలా చొరవగ మాట్లాడుతున్నారు....మీరు

సుంద : [ఆత్మవిశ్వాసంతో] అవునని బాగా తెల్సును. ఒక్క ప్రశ్నమాత్రం అడుగుతా, నిజంచెబుతావా రమ? (తల వూపుతుంది అట్లాగేనని. ఆగి) నువ్వు తిరిగివచ్చేసరికి నేనిక్కడ వుంటాననుకున్నావా, వెళ్ళిపోతాననుకున్నావా? నిజంచెప్పవూ?

రమ : (మరోవైపుచూస్తూ) మీచేతిలోది మీగేయమేకదూ?

సుంద : [ఆనందంగా] Sorry! మరిచేపోయేను. మీరుఎదురుగా వుంటే సర్వమూ మరచిపోతూంటాను. (చేతిని ముందుకు చాస్తుంది రమ సిగ్గుతో) నేనుక్రిందటిసారి చెప్పాలని అనుకున్నది అంతా యిందులోనే వుంది.(కౌగితం అందిస్తాడు.)

రమ : చూడొచ్చా?

సుంద : ఇప్పుడుకాదు. నేనువెళ్ళేక! అప్పుడే బావుంటుంది.

రమ : మీలాగ యిటువంటి సంభాషణలు నాకు చేతకావు.

సుంద : నాకుమాత్రం చేతవునా, నేనూ మీలాగే.

రమ : మీకేం? మీరు బాగానే మాట్లాడుతున్నారనుకుంటాను.

సుంద : లేదు. లేదు. అవసరమైనప్పుడు అసలే మాట్లాడలేను. ఒంటరిగా యింట్లో కూర్చున్నప్పుడు ఎన్నో గుర్తొ కొస్తాయి- కాని మీరు ఎదట పడేసరికి నానోట మాట రాదు. అర్థం అయ్యింది కదూ,

రమ : కొద్దిగా.

సుంద : ఇందాకణ్ణుంచీ చూడరాదూ. నేనేం మాట్లాడుతున్నానో ....ఎంత తెలివి తక్కువగా—

రమ : (నవ్వుతూ కూర్చుని) అలా అని నేననుకోడం లేదుగా!

సుంద : నా పరిస్థితిని కాస్త సానుభూతితో అర్థంచేసుకోడానికి ప్రయత్నించు రమా !

రమ : పరిస్థితి ఏమిటండి,

సుంద : ఇంకా తెలుసుకోలేదా రమా....నిన్ను నేను ప్రేమిస్తున్నాను.

రమ : [Freeze అయినట్లు అయిపోయి] ప్రేమా?

సుంద : ఏం అలా ఆశ్చర్య పోయేవు?

రమ : అవును. చాలాను.

సుంద : [రమ చేతిని పట్టుకుంటాడు; ప్రేమతో,] రమా! నన్ను అర్థంచేసుకో యత్నించు....

[బూట్ల చప్పుడుతో డా॥ నారాయణరావు ప్రవేశం. కుడివైపునుంచి. వయస్సు 45 వుంటాయి. చాలా గాంభీర్యంగ వుంటాడు - సూట్‌తో: కండ్లకి 'కూలింగ్' అద్దాలు !]

నారా : స్నేహితుల్తో మాట్లాడుతూన్నట్లున్నావు. రమా !

రమ : [ఇప్పటికే సుందర్‌కి దూరంగా జరిగిన రమ, బెరుగ్గా] అవును నాన్నగారూ ! ఇప్పుడేసుందరం వస్తే మ్లాటాడుతున్నా.

సుంద : Good Morning Doctor! (లేస్తాడు.)

నారా : Good Morning సుందర్ కులాసాయేనా ? మీ అక్క ఏదీ ?

రమ : వాళ్ళ అక్కగార్ని పనులవల్ల తీసుకురాలేదు. నాన్నగారూ!

సుంద : ప్రక్కనున్న ఇంజనీర్ గారింటికి పనుండి వచ్చి, ఇక్కడేగదా చూచిపోదామని యిలా వచ్చేను.
క్రిందటి సారి మీరిచ్చిన విందు మరచి పోలేం. చాలా బాగా జరిగింది.

నారా : చాలా సామాన్యమైన విందది! మీరు పొగడుతున్నారు.

సుంద : అవే గొప్పవి. సామాన్యమైన విందువల్లనే కదా మీ పరిచయభాగ్యం లభించింది నాకు.

నారా : [రమని చూస్తూ] సాయంత్రం సరళయింటికి వెళ్ళినట్లున్నావు. వాళ్ళ సంగీతం మేష్టారు ఏమన్నాడు రమా:

రమ : వెళ్ళేనండి. వీణలాంటి సాధకం చాలా కష్టమన్నారు.

నారా : అవును. మనకీ తెల్సును ఆ విషయం. తర్వాత

రమ : నేనెందుకూ పనికిరానని ఆయన అభిప్రాయం.

నారా : ఎందుకో అడగలేదూ మరి ?

రమ : [భయంగా] వీణనేర్చుకోడానికి చక్కటి సంగీత జ్ఞానం వుండాలిట. అది నాకే మాత్రం లేదని—

నారా : నాన్సెన్సు ! మీ అమ్మ వాయించేదికాదూ గొప్పగా.

రమ : [ఒడిలోని తన చేతులవైపు చూచుకుంటూ] అవును. కాని అమ్మసంగతి వేరు.

సుంద : రమాదేవికి సంగీతాభిరుచి లేక పోవట మేమిటిసార్. వీణ నేర్చుకోడానికి ఆమెకున్న అభిరుచి చాలునను కుంటా.

నారా : అట్లాగా ? మీరు మమ్మల్ని పూరికే పొగడేస్తున్నారు.... ఎందుకో.

సుంద : మీరేమైనా అనండి. మిమ్మల్ని గురించి నిష్కల్మ షంగ చెబుతూన్నా. నా స్వభావమే అంత.

రమ : [సుందర్‌ని చూస్తూ] అవును నాన్నారూ. ఆయన చాలా నిష్కల్మషంగ—

నారా : [విన్పించుకోకుండా సుందర్ వైపు తిరిగి] అయితే కల కత్తా నుంచి తిరిగి వచ్చేక మీరేం చేస్తున్నారు? ఏమైనా వుద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నారేమిటి ?

సుంద : ఉద్యోగమా ? చాలా పెద్దమాటది. ఏదో భుక్తికోసం ప్రయత్నం అనండి. గౌరవంగ, ప్రశాంతంగ రూపాయైనా చాలు— సంపాదించాలని నా ఆశయం.

నారా : పోనీ దానికోసమే, ఏంచెయ్యాలని మీవుద్దేశం?

సుంద : మీరనేది, నేనెందుకు పనికివస్తా ననా? చాలా కొద్ది వాటికి. నా శక్తంతా యీ నా రెక్కలే!

నారా : చాలా మాడెస్టు! మీ రెక్కలకు తోడు, మీకు విపరీతమైన తెలివి తేటలు కూడా వుండటం చూస్తున్నా.

రమ : [సిన్సియర్‌గ. మెల్లగ] నిజం....నిజం,

సుంద : మీకేం సమాధానం యివ్వాలో తెలియడం లేదు నాకు. [డాక్టర్‌నిచూస్తూ] అయితే నేను నిస్పృహ చెందనవసరం లేదంటారు.

నారా : [చిరునవ్వుతో] దేహంలో శక్తిసామర్ధ్యాలున్నంతవరకూ ఏ యువకుడూ నిస్పృహ చెందనవసరంలేదు. ఒక విషయంలో ఫలితం లేకపోయినా మరోదాంట్లో ప్రయత్నించవచ్చును. అయితే ఆలోచించి సరియైన 'లైన్' మాత్రం ఎన్నుకోవాలి.

సుంద : పూర్వం అయితే నామనస్సు చంచలంగా వుండేది అనుకోండి, కాని యిప్పుడా భయమేమీలేదు. (చిరునవ్వుతో) మంచి భవిష్యత్ వున్న వుద్యోగం మీకు తెల్సింది ఏమైనా వుందేమిటండి?

నారా : ప్రస్తుతం ఏమీలేదనుకో. అయినా అప్పుడప్పుడు వింటూ వుంటాం కదా. ప్రస్తుతానికి నాకుతెలిసినంతవరకు కష్టపడే వాళ్ళకి తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణంలో అనేక వుద్యోగాలు....

సుంద : నేనంత దూరం పోయి పనిచెయ్యలేననుకుంటాను. ఏం చేసినా యీప్రాంతాల్లోనే! చూడండి. ముఖ్యంగా యిక్కడ నకు కొన్ని బెడదలున్నాయి. (రమవైపు చూస్తూ) నాకో అప్పగారున్నారు— వితంతువు. నేనే ఆమెకి ఆధారం.

నారా : అలానా ....పాపం.

సుంద : [నవ్వుతూ] ఆవిణ్ణి యిక్కడ పిల్లలతో వంటరిగా వది లేసి, వుద్యోగంకోసం ఎట్లా వెళ్ళటమో తెలీటంలేదు. నామీద ఆమె అంతగా ఆధారపడి వుంది.

నారా : బంధుప్రేమ వుండాల్సిందేలెండి. మీ అప్పగార్ని నేనూ కొద్దిగా ఎరుగుదును. పిల్లలు కూడా నలుగురున్నారను కుంటాను....

సుంద : అవును. అంతా చిన్నపిల్లలు పాపం. వాళ్ళకి నేనే చదువు చెప్తూంటాను.

నారా : మంచిదే. కాని అదేమీ వుద్యోగం కాదనుకుంటా.

సుంద : కాదు. దానివల్లేం ఆస్తులుకూడా సంపాదించలేదు.

నారా : [టక్కున] ఆస్తికోసం యింతచిన్నప్పుడే తాపత్రయమా? (నిలబడతాడు. వెనకాలే సుందరం కూడా లేచి నిలబడ తాడు డా॥ వాచీచూచుకొని) కాని నేను మీ విషయం తప్పకుండా గుర్తుంచుకుంటూ మరచిపోను. (రమతో) రమా, ఓపేషెంటుని చూచుకుని వో అరగంటలో వచ్చే స్తా.... (వేరేబల్లమీది Hand bag) తీసుకుని కుడివైపు వెళ్ళిపోతాడు.)

[ఆయన వెళ్ళిన వైపే రమా, సుందర్‌లు చూస్తూ నిశ్చలంగ నిలబడివుంటారు.

సుంద : నేనంటే ఆయనకి ఏమాత్రం యిష్టంలేదు. (చిరునవ్వుతో) చిత్రమైన మనిషి! (ఎడమవైపు కుర్చీవద్దకి జరుగుతాడు)

రమ : ఎట్లా తెల్సుమీకు?

సుంద : వెంటనే తెల్సిపోతుందది. ఎట్లా విడమర్చి చెప్పేది? మాటల్లోనే తెల్సిపోతుంది.

రమ . లేదు. మీరు పొరబడుతున్నారు. (కొంచెం అతనివైపు జరుగుతుంది.)

సుంద : ఎందుకూ ఆయన్నే అడిగి చూడు- తెలుస్తుంది.

రమ : [నెమ్మదిగా] మీరు అనుకున్నది, నిజమే. అదే ప్రమాదమైతే ఆయన్ని అడగడ మెందుకూ? అనవసరం.

సుంద : రమా! మీనాన్నగారిమాటకి ఎదురాడలేవుకదూ నువ్వు!

రమ : ఎన్నడు కూడా?

సుంద : [దగ్గరకొచ్చి] నన్నాయన తిడుతున్నా వక్కమాటైనా లేకుండా, అట్లాగే నిలబడగలవన్నమాట!

**రమ :** తిట్టడమా! అబ్బే! మానాన్నారు మిమ్మల్ని ఎందుకు తిడతారు? మిమ్మల్ని ఏం ఎరుగుదురని? అయినా వారి ముందు మీ ప్రసక్తి రానీయనుగా!

సుంద : 'మానాన్నారికి మీరు నచ్చకపోతే నేం? నాకు నచ్చేక!' అని అంటావనుకున్నా.

రమ : అమ్మో, నాన్నారిని ఎదిరించడమే?

సుంద : (బాధగ, కూర్చుంటూ) అవసరమైతే అటా అనగలవని

అనుకుంటున్నారమా ! ప్రేమించిన వాళ్ళకోసం ప్రాణా ల్నయినా యివ్వగలవను కుంటున్నాను.

రమ : మీరిలా మాట్లాడితే యిక నేను వినేదిలేదు....

సుంద : [లేచి, ఆమె వద్దకు వచ్చి Passionate] పదిహేను దినాల క్రితం మొదటిసారిగ నిన్నావిందులో చూచేను రమా ! అప్పటినుంచి వక్క-క్షణం కూడా మనశ్శాంతే ఎరగను. నిన్నుగురించి వేరేమీ ఆలోచించికూడా ఎర గను. ఏపని చేస్తున్నా నీరూపమే నాకళ్ళముందు ప్రత్య క్షమై...

రమ : [నిస్పృహగ] ఇందుకేనా మనం కల్సుకున్నాం? మనం అసలు కల్సుకోకుండా వున్నా—

సుంద : రమా ! నా భవిష్యత్ జీవిత మంతా నువ్వు నన్ను విశ్వసించడం మీద ఆధారపడి వుంటుంది. నేను నిన్నెంత గాఢంగా ప్రేమిస్తూన్నానో తెల్సు కోడం మీద ఆధార పడి వుంటుంది రమా , నా జీవితమంతా.

రమ : కాని, నేను.... [రమచేతుల్ని తనబుగ్గలపై రాసుకుంటూ ఆనందంతో. ఆమెనడ్డి]

సుంద : రమా ! మనిద్దరం పెళ్ళి చేసుకోడం నీకిష్టం లేదూ?

రమ : [సుందర్ ముఖంలోకి వోసారిచూచి, తలదించి చిరునవ్వు నవ్వుతుంది.]

సుంద : [చిరునవ్వుతో] నేను ధన్యుణ్ణి రమా ! నామీద నీకు కూడా ప్రేమవుందికదూ?

రమ : [కొద్దిగా తలవూపుతుంది.]

సుంద : రమా ! ఇవ్వేళ విఱ్ఱంగ చాలా సుదశా.

రమ : [నెమ్మదిగ సుందర్ చేతుల్ని వదిలించుకొని] నాన్న గారితో మాట్లాడండి—ముందు.

సుంద : దానికేం.... ఆనక వచ్చి మాట్లాడతా. కాని నువ్వుకూడా యీలోగా మీ అత్తయ్యచేత యీ విషయం మీనాన్న గారి చెవిన వేయించు.

రమ : నేనా- అవును—అట్లాగే· కాని మీరుమాత్రం ఆనక తప్పక మాట్లాడాలి సుమా ?

సుంద : తప్పకుండాను.

రమ : నాన్నగారితో జాగ్రత్తగ, శాంతంగ మాట్లాడాలి!

సుంద : అవసరమైతే నీకోసం హోరాహోరి పోట్లాడతాను కూడాను·

రమ : అబ్బ ! పోట్లాట సంగతి వదిలెయ్యండి, ఏమైనా సరే, మనం పోట్లాడ బోవటంలేదు అని గుర్తుంచుకోండి·

సుంద : అన్నిటికీ సిద్ధంగా వుండాలి మనం. ఓ గొప్ప జమీం ధారుని తీసుకొచ్చి నీకు కట్టబెట్టాలని మీ నాన్నగారికి వుండటం సహజమే —నీకున్నట్లు నాకేం ఆస్థా,హోదా?

రమ : నాన్నగారి కవేం ముఖ్యంకాదు.

సుంద : కావొచ్చును కూడాను· నన్ను చూడగానే ఏదో బిచ్చ గాడని అనుకుని వుంటారు.

రమ : బిచ్చగాడా ?

సుంద : అవును. ఏం? అది చాలా చిన్న మాటలా కన్పించొచ్చు. కాని చాలా నీచమైన అర్థాన్నిస్తుందది. నేననేది– నీ ఆస్థికోసం ప్రాకులాడుతూన్నాననీ ఆయన అనుకుంటూన్నారేమోనని.

రమ : ఛీ. ఏంమాటలు అవి.

సుంద : ఆయన అనుకో వచ్చునన్నాను–అంతే.

రమ : ఒకవేళ అట్లా పొరబడ్డా, సులభంగా ఆ పొరబాటును దిద్ది ఆయన్ని ఒప్పించవచ్చును.

సుంద : అయితే, చాలా జాగ్రత్తగ చెప్పించాలి సుమా!

రమ : [కొంచెం దూరంగ జరిగి] సుందర్, నన్ను నిజంగా నువ్వు——

సుంద : [అడ్డి] నన్ను అనుమానించగలవా రమా? [చేతిని మృదువుగ తట్టుతూ] మన వివాహాన్ని మీ నాన్నగా రంగీకరించక పోయినా, మన ప్రేమ యింతేసుమా!

రమ : అవును. ఏం జరిగినా....మన ప్రేమ యింతే సుందర్.

సుంద : ఆ మాత్రం ధైర్యం ఇచ్చావ్ – చాలు [వాచిచూచుకుని] ఓ–ఇక నేను వెళ్ళివస్తాను. రాత్రి నువ్వు మీ నాన్నగారితో మాట్లాడుతావు కదూ!

రమ : తప్పకుండాను. రేపు మరచిపోకు సుమా!

సుంద : ఎట్లా మరచిపోతా రమా! [వెళ్ళిపోతాడు కుడివైపుకు]

[అతను వెళ్ళినవైపే రమ రెండుక్షణాలు చూచి, నిట్టూర్చి, చిరునవ్వుతో ఎడమవైపుకు వెళ్ళబోతూండగా, రాధమ్మ ప్రవేశం, ఎదురుగా]

రాధ: [రమని ఆపి] ఏడీ సుందరం? వెళ్ళిపోయేడా!....చాలా మంచికుర్రాడు కదూ?

రమ: అవును. ఇప్పుడే వెళ్ళారు. (వెళ్ళిపోబోతుంది.)

రాధ: ఐతే నాతో చెప్పవన్నమాట (ఆమెముఖంలోకి తిన్నగా చూస్తుంది.)

రమ: [వక్క క్షణం తటపటాయించి.] నేనే చెబుదామనుకుంటున్నానత్తయ్యా. ఓ విషయంలో నీసాయం కావాలి.

రాధ: [కుర్చీలో కూర్చుంటుంది.] ఏమిటది?

రమ: [వెనకనుంచి భుజాలపైన రాస్తూ] ఏమీ తెలీనట్లు! సుందర్ నన్ను పెళ్ళిచేసుకోడానికి నిశ్చయించే డత్తయ్యా. ఆనక నాన్నగారితో యీ విషయం నువ్వు కొంచెం....

రాధ: చెప్పాలి! ఇంతేగా. దానికేం. అలాగేలే తల్లీ. అయితే నీకిష్టమేనా యీ సంబంధం....

[రమ కుడివైపుకు వస్తూ తలవూపుతుంది 'అవునని' ఇంతలో నారాయణరావుని చూచి ఏదో మరచి పోయినట్లు వెనక్కి ఎడమవైపుకు వస్తుంది. రాధ లేచి నిలబడుతుంది:]

నారా: [కుడివైపునుంచి FullDress లో వస్తూ] ఏమిటీ యిద్దరూ కలిసి ఏదో మంత్రాంగం చేస్తున్నట్లున్నారు?

రాధ: అబ్బే....ఏంలేదు.... (రమ గిరుతుంది చెప్పమన్నట్లు)

నారా: [రమ ముఖంవైపు చూస్తూ] ఏదోవుంది.... ఏమిటది? [Bag తీసుకోబోతాడు]

రాధ: నీతో కొంచెం మాట్లాడాలి....

నారా : ఆ! అట్లాచెప్పు. (Bag ని బల్లపైనేవుంచి ముఖం కుర్చీపైనున్న టవల్‌తో తుడుచుకొని) మనం కూర్చుంటే బావుంటుందనుకుంటా.

(ఇద్దరూ కూర్చుంటారు. రమ నిలబడే వుంటుంది. ఒక్కక్షణం బాధాకరమైన నిశ్శబ్దం. రాధమ్మ యిక భరించలేనట్లు)

రాధ : మన రమకి శుభముహూర్తం చూడాల్సిన అవసరం వస్తోంది తమ్ముడూ!

నారా : [కొంచెంఆగి] ముందుగానే చెప్పడం మంచిదయ్యింది! (ఆమెనుచూస్తూ) ఎవరమ్మా ఆ అదృష్టవంతుడు?

రాధ : సుందరం. (రమ సిగ్గుతో తలవంచుకుంటుంది.)

నారా : అట్లా కూర్చో రమా! (కూర్చున్నాక.) ఎప్పుడు అయ్యేయమ్మా యీ మాటలన్నీ.

రమ : ఇవ్వేళనే; యిక్కడే.

నారా : నేనిందాక బయటకు వెళ్ళేకనే?

రమ . [తలవూపుతుంది, లేస్ అల్లుకుంటూ]

నారా : (సిగార్‌ని వెలిగిస్తూ) చాలావేగంగ అయిపోయినయ్యన్న మాట.

రాధ : (చిరునవ్వు నవ్వుతుంది)

నారా : సుందరం నీకు నచ్చేడనుకుంటాను.

రమ : చాలాను.

నారా : అతనే ఆగి నన్నడగటం బావుండేది.

రమ : యింకాస్సేపుంది వస్తానన్నారు నాన్నారూ,

నారా : ఆతనికోసం నువ్వడగటం ఏమిటి పిచ్చితల్లీ! నీకోసం అతనడగాలి కాని.

రమ : మీరంటే ఆయన కొద్దిగా భయపడుతున్నారు.

నారా : నిజం?

రమ : అవును. ఈవివాహానికి మీరంగీకరించరని వారిభయం—ఆయనంటే మీకిష్టంలేదని—

నారా : ఆతన్ని నేను బాగా ఎరుగనుకూడా, ఆతనిమీద నాకెందుకు అయిష్టం? అన్నిటికంటె నిన్నాతను మనస్ఫూర్తిగ ప్రేమించడం ముఖ్యం, రమా:

రమ : ఆయన అనేది అదే.

నారా : ఊ! అన్నీ ఆతనే అంటూన్నాడన్నమాట.

రాధ : హాస్యంచెయ్యక, వాళ్ళని అర్థంచేసుకోడానికి ప్రయత్నించరా! వాళ్ళిద్దరూ వకర్నొకరు ప్రేమించు కుంటున్నారు. నువ్వన్నట్లు అన్నిటికంటె వాళ్ళకు అదేముఖ్యం!

నారా : మన యిద్దరికీకూడా. రమా!

రమ : (మృదువుగ) అవును నాన్నారూ! కాని సమానంగా మాత్రంకాదు. నాభవిష్యత్తంతా దీనిమీద ఆధార పడి వుంటుంది.

నారా : గోరంతలు కొండంతలు చేయకు రమా.

రమ : లేదు. నాజీవితంలోకి ఆయన రావడమే చాలా గొప్ప విషయం. నన్ను ఆయనలా అర్థం చేసుకునే వ్యక్తి యీజీవితంలో దొరుకుతాడనుకోలేదు.

నారా : (లేచినిలబడతాడు.)

రమ : (అతని దగ్గరకు నడుస్తుంది.)

నారా : సరే. రేపు అతన్ని చూస్తానుగా.

రమ : (ఆనందంగ) మీరునామాటను కాదనరని నాకు తెల్సును. (ఆగి) రేపాయనతో మానాన్నగారు ఎంతో న్యాయంగాను, గౌరవంగాను ప్రవర్తిస్తారనికూడా నాకు తెలుసు.

నారా : (నెమ్మదిగా) అతను నీతో ప్రవర్తించినంత న్యాయంగానూ, గౌరవంగాను, నేనూ ప్రవర్తిస్తా రమా!

రమ : నేను కోరేదికూడా అంతే నాన్నా.

(ఎడమవైపుకి వెళ్ళిపోతుంది.)

రాధ : (పరధ్యానంగ టేబులువద్దనున్న అన్నని చూచి) భోజనానికి లేవవూ....

నారా : (ఉలిక్కిపడి) మీయిద్దరూ భోజనం చేయండి. నేను బయటికి వెళ్ళి కొంచెం పని చూచుకొనివస్తా, అన్నట్లు.... సుందరం అక్కావాళ్ళు వుండేది 'టెంపిలు' వీధిలో కదూ!

రాధ : అవును, ఎందుకూ?

నారా : ఆ! ఏమీలేదు. మీరు భోజనం చెయ్యండి.... నేను తర్వాత తింటా....

[కోటు మరచి కుడివైపుకు వెళ్ళబోతాడు. గుర్తుకొచ్చి, మళ్ళీ వెనక్కి వచ్చి తొడుక్కుని కుడివైపుకు వెళ్ళిపోతాడు. రాధమ్మ అతను వెళ్ళిన వైపే ఆలోచనగా చూస్తూవుంటుంది. రమతిరిగి ప్రవేశం]

రమ : నాన్నగారేరి?

రాధమ్మ : ఇప్పుడే వస్తానని బయటికి వెళ్ళేరు- కార్లో,

రమ : తప్పక అంగీకరిస్తారు- నాకుతెల్సును.

రాధ : ఏమిటది ?

రమ : మా వివాహం అత్తయ్యా.

రాధ : అంగీకరించాలనే నా ఆశకూడా రమా.

రమ : నాన్నగారు నన్నెన్నడూ కాదనరు అత్తయ్యా. ఏమిటి ఏదో ఆలోచిస్తున్నావు?

రాధ : మీ నాన్న సుందరం యిల్లు అడిగేరు ఎందుకా అని?

రమ : సుందరం యిల్లా ?

రాధ : అవును. అతని అక్కతో మాట్లాడి రావటానికి వెళ్ళేడను కొంటా-

రమ : (అటుయిటు తిరుగుతూ) అత్తయ్యా - సుందరం యింకా స్పేపట్లో వచ్చి నాన్నగారితో మాట్లాడతాడు—

రాధ : ఉష్ - ఏమిటాశబ్దం· మీనాన్న అప్పుడే వచ్చేసినట్లు న్నాడే-

రమ : అవును. నేను లోపలికెళ్ళుతాను. (ఎడమకు వెళ్ళిపో తుంది·)

రాధ : అప్పుడే వచ్చేసేవే?

నారా : వెళ్ళిన పని అయిపోయింది.

రాధ : అన్నట్లు మొన్న సరళ వద్ద చూచిన నెక్లెస్ మాదిరిది, కావాలంటోంది తన పెళ్ళికి మనరమ,

నారా : రమ అతని విషయం మరచి పోవాలి.

రాధ : ( Shock అయి) అదేమిటి ?

నారా : అవును. ఆ అప్రాచ్యుణ్ణి గురించి మనం మాట్లాడుకో నక్కరలేదు.

రాధ నువ్వు పొరబడుతున్నావు?

నారా : లేదు. నేనుయిప్పుడే వాళ్ళ అక్కయ్యతో మాట్లాడి వచ్చేను.

రాధ : ఊ! ఇంతలో కొత్త విషయం ఏం తెల్సుకున్నావు ?

నారా : ఆమెకి నలుగురు పిల్లలు

రాధ : అవును. మనకీ తెల్సు ఆసంగతి.

నారా : అతను ఆమె ఆస్తిమీద జీవిస్తున్నాడు ప్రస్తుతం.

రాధ : ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్నాడట, పాపం.

నారా : ఎక్కడ! మనయింటి గుమ్మంముందా?

రాధ : అదేమిటి— అలా అంటావు!

నారా : ఏముంది? శ్రీమంతురాలయిన ఒకయువతికి భర్తకావడం కంటె వేరే గొప్పవుద్యోగం ఏమిటి?

రాధ : రమకి నచ్చిన యీ సంబంధం పాడు చేస్తావుట్రా చేతులారా?

నారా : నీకేంతెలవదు. నువ్వూరుకో!

రాధ : దాని జీవితమంతా నీచేతుల్లోవుంది.

నారా : నిజం చెప్పేవు!

రాధ : ఈ పెళ్ళిని కాదని దాన్ని నాశనం చేస్తావు.

నారా : నాన్సెన్సు.

రాధ : చాలా ఆదుర్దా పడుతోందది. రాత్రల్లా నిద్రలేదు దానికి.

నారా : ఆఁ! ఒక్కరాత్రి నిద్రలేకపోయినంతమాత్రాన మరేం మునిగిపోదు. నేనూ డాక్టర్నే—

రాధ : అవును కాబోల్ను!

నారా . [ఆలోచిస్తున్నట్లు ఆగి] అతను రమని సరిగ్గా చూస్తాడని నీకుమాత్రం నమ్మకం వుందా? తల్లి పోయినప్పటి నుంచీ పెంచి పెద్దవాణ్ణిచేసిన అప్పగారికి ఏంసాయం చేయగలిగా డింతవరకు?

రాధ : ఉద్యోగం దొరికేక చేయవచ్చునుగా!

[బయట బూట్లచప్పుడు]

నారా : (రాధతో) నువ్వు లోపలికెళ్ళు ... రావోయి సుందరం....!

(రాధ వెళ్ళిపోతుంది ఎడమకి)

సుంద : (కుడివైపునుంచి వస్తూ) నమస్తే డాక్టర్. నాకోసమే చూస్తున్నట్లున్నారు?

నారా : అవును. చెప్పినట్లు ఖచ్చితంగా వచ్చేసేవు.... (వాచీ చూస్తాడు.)

సుంద : (నవ్వుతూ) చెయ్యాలన్నా చెయ్యలేను, యిటువంటి విషయాల్లో ఆలస్యం!

నారా : అమ్మాయి ద్వారా విన్నా సంగతంతా! కూర్చోవూ?

సుంద : (కూర్చుంటూ) థాంక్యూ.

నారా : పరిస్థితులు యింతవరకు రాకుండానే నాకు కొంచెం ముందుగానే చెప్పి వుండాల్సింది.

సుంద: మీరు మీ అమ్మాయికి యీ మాత్రం స్వేచ్ఛనివ్వక పోతే అట్లాగే చెప్పి వుండేవాణ్ణి.

నారా: కాని తండ్రిని కూడా సలహా అడగకుండా వివాహం చేసుకునేంత దౌర్బల్యానికి రాలేదింకా రమస్వాతంత్ర్యం. నిజానికి మీప్రేమ వ్యవహారం చాలా త్వరితంగా పరుగు లెత్తింది!

[సుందరానికి ఎదురుగా కూర్చుంటాడు.]

సుంద: ఒకరి నొకరు అర్థంచేసుకోవడం త్వరగా జరిగిందనండి. రమని చూచీ చూడగానే ఆమెపై నాకు ఆసక్తి కల్గింది.

నారా: కల్సుకోక ముందుగానే అనడం సబబేమొ?

సుంద: (ఒక్క క్షణం ఆయన్ని చూచి) నిజం అంతే! ఆమె అందం విషయం ముందుగనే వినటం తటస్థించింది.

నారా: రమ అందమైన దనా నీ వుద్దేశ్యం?

సుంద: కాదనుకుంటే యిక్కడ నేను వుండనుగా!

నారా: చూడు సుందరం! రమ తండ్రిగా ఆమెకున్న మంచి లక్షణాల్ని చెప్పుకోడానికి నేను ఎప్పుడూ సంసిద్ధమే. రమ అందమైనదని వినడం నాకిదే మొదటిసారి.

సుంద: దానికేముంది, మీదృష్టిలో నేను చూడలేనుగా. రమ అందం నన్నాకర్షించింది.

నారా: మాటలు బాగానే వున్నాయి.... అయితే రమని నీచేతుల్లో పెడతాననే అనుకుంటూన్నా వన్నమాట.?

సుంద: లేదులెండి, నేనంటేమీకిష్టంలేదని నాకెన్నడో తెల్సును.

నారా: ఎట్లాగ? ఎందుకొచ్చిం దా అనుమానం నీకు?

సుంద: నేను ధనికుణ్ణి కాకపోవడమే!

నారా: పూర్తిగాకాక పోయినా కొంతవరకు నిజం. నీకుఆస్థీ లేదు. వుద్యోగంలేదు. పోని వుద్యోగం దొరికే సూచన గాని. చేద్దామన్న ఆసక్తిగాని చూద్దామన్నా నీలో కన్పించవు. బోలెడు ఆస్థికి వారసురాలయిన రమని ఏఅర్హతాలేని నీకెలా ఇస్తాను?

సుంద: అవొచ్చు. నాకు డబ్బులేక పోవడమేగా యిప్పుడొచ్చిన పెద్ద లోటు; నేనామెను మీ ఆస్తికోసం చేసుకుంటున్నానన్నమాట.

నారా: ఆమాట నే ననలేదు. నువ్వే అంటున్నావు.

సుంద: అయితే నీదజాతినికాదు మీరమ పెళ్ళాడబోయేది— తను ప్రేమించిన వక యువకుణ్ణి— డాక్టర్.

నారా: అవును. ఒక నిష్ప్రయోజక యువకుణ్ణి.

సుంద: ప్రేమ, ఆదరాలకంటే ఎవరుమాత్రం ఎక్కువగా ఏమివ్వగలరు?

నారా: ముందు సెక్యూరిటీ! మిగతావన్నీతర్వాత. ఏమిటీ నీకున్నది? అందమైన ముఖం, బలిష్ఠమైన శరీరం, మెత్తని మాటలు! అవివుండటం మంచిదే; కాదనను. కాని అవ్వే ప్రధానం మాత్రం కావు,

సుంద: ఇంకోటి మరచి పోయేరు. నేనుయిచ్చే మాటొకటి వుంది.

నారా: (వ్యంగ్యంగ) నువ్వెప్పుడూ రమనే ప్రేమిస్తావని'మాట' యిస్తావుకదూ! ఉ. చాలా పెద్దమనిషివి.!

సుంద: నేను వట్టిపనికిమాలిన వాడిననీ, 'లోఫర్'ననీ మీవుద్దేశం........అంతేనా?

నారా: నావుద్దేశం ఏమయితేనేం? నువ్వు నాఅల్లుడి వవ్వాలని మాత్రంకాదు!

సుంద: ఆమె ఆస్తంతా నేను పాడుచేస్తా ననుకుంటున్నారు కదూ మీరు.

నారా: అవునని చెప్పడానికి నేను జంకటంలేదు.

సుంద: నా ఆస్తంతా పాడుచేసుకున్నాననే కదూ యీ అనుమానం! నాస్వంతం కనక నాయిష్టంవచ్చినట్లు చేసుకున్నా. అయినా నేనేమీ అప్పులు చెయ్యలేదే! ప్రపంచంలో నేనెవ్వరికీ పైసాకూడా బాకీ లే నీనాడు!

నారా: అయితే ప్రస్తుతం నువ్వెట్లా జీవిస్తున్నావని నాప్రశ్న.

సుంద: పోగామిగిలిన నా ఆస్తి మీదే.

నారా: ఓ. Thank you! (లేస్తాడు.)

సుంద: [లేచి, నచ్చచెప్ప జూస్తూ] డాక్టర్! మమ్మల్ని అర్థం చేసుకోండి. మీఅమ్మాయి నయినా సంతోష పెట్టడానికి ప్రయత్నించండి. ఆమె ఆనందం నాశనం చెయ్యటం మీకుమాత్రము యిష్టమా?

నారా: ఫర్వాలేదు. కొన్నాళ్ళే!

సుంద: కొన్నాళ్ళా!

నారా: కాకపోతే జీవితమంతా ననుకోవోయి! నీకిచ్చి పెళ్ళి చేసినా జరిగే దంతేగా.

సుంద : డాక్టర్ ........

నారా : ఇక వాదన అనవసరం.

సుంద : [డాక్టర్ దగ్గరకు జరిగి] మీ అమ్మాయిని నేను పూర్తిగా ప్రేమిస్తున్నాను డాక్టర్! నన్ను మీరుకాదన వచ్చు ...నేను పూర్వం చెడుగా తిరిగేను.... జూదాలా డేను. డబ్బంతా విచ్చలవిడిగా ఖర్చుచేసేను. ఒప్పుకుం టాను. కాని రమని చూచేక నేను, నేనుకాదు డాక్టర్!

నారా : నేను నీ గార్డియన్‌ని కాదు సుందర్. ఇదంతా నాకన వసరం.

సుంద : నా అంతట నేనే చెబుతున్నా యివన్ని. నే నామెను మన స్ఫూర్తిగ ప్రేమిస్తున్నా. ఆమెను చూడందే వక్క క్షణంకూడా నేను జీవించ లేనను కుంటా. నన్నర్థం చేసుకోండి. ఈవిషయం మీద మా ఆశలన్నీ ఆధారపడి వున్నయి. ఒక్కమాటలో మా జీవితాన్ని నాశనం చెయ్యకండి. మా ఆశల్ని కూల్చకండి!

నారా : అవన్నీ కూలిపోయినట్లేనని తెల్సుకో.

సుంద : కాదు. నామాటలు——

నారా : ఆఖరయి పోయాయి. నాకు వేరే పనుంది. Goob Bye. (సుందరం వెళ్ళిపోవడంకోసం చూస్తూంటాడు)

సుంద : (కొంత దూరం నడిచి) ఇంతటితో అయిపోయిందను కోకండి. నేను 'వూ'అంటే రమ నాతో వచ్చేయడానికి ఎప్పుడూ సంసిద్ధమే.

[రమ ఎడమద్వారం వద్దకి వస్తుంది అప్పుడే.]

నారా : (క్రోధంగా) అనవసరం అదంతా

సుంద : నమస్తే. (వెళ్ళిపోబోతూండగా రమ వెనకనుంచి కేక వేస్తుంది 'సుందర్' ముందుకి నడుస్తుంది.)

నారా : రమా!

రమ : (తిన్నగా సుందర్ వద్దకువెళ్ళి) నాన్నగారితో మర్యాదగా మాట్లాడతానన్నావుకదూ!

నారా : (మందలిస్తూ) రమా!

రమ : (సుందర్ చేతిని పట్టుకుని, వెనక్కి వస్తూ) ఎంతకోపం వచ్చిందోచూడు, నాన్నగారికి! ఏంజరిగింది నాన్నాగారూ!

నారా : రమా! ఏమిటలా అభిమానం లేకుండా—

రమ : లేకపోతే పోనీండిగాని, ఎందుకంత కోపం? దెబ్బలాడుకుంటున్నారా? ఎందుకో చెప్పరూ?

నారా : రమా! నన్ను సంతోషపెట్టడం నీకిష్టం లేదు కదూ?

రమ : అదేంప్రశ్న నాన్నాగారూ! చేతనైతే తప్పకుండాను.

నారా : నువ్వు తల్చుకుంటే సంతోష పెట్టగలవు. నీయిష్టంమీద ఆధారపడి వుంటుందంతా.

రమ : (ఆగుతూ. ఆగుతూ) ఆయనస్నేహం....వద్దనా?

నారా : అవును వదిలెయ్యమని.

రమ : ఏంచేసేరు నాన్నా ఆయన? కారణం లేకుండానే!

సుంద : నాకుద్యోగం లేకపోవడమే పెద్దకారణం.

నారా : అదేమీకాదు. నువ్వొట్టి స్వార్థపరుడివని. తెల్సిందా? అక్కా, పిల్లలు నానాఅవస్థలు పడుతూంటే, సినిమాలూ 'షైర్లూ'—

రమ : (అడ్డొచ్చి) కాని నన్నాయన ప్రేమిస్తున్నారు నాన్నా.

నారా : అదికూడా అబద్ధమేనని నాకుతెల్సును, రమా!

రమ : (కుర్చీలో కూలబడి )ఎట్లా–తెల్సుమీకు

నారా : (ఆగి) అనవసరం అది నామాట నమ్మ–అంతే.

రమ : అసంభవం నాన్నారూ....అసంభవం.... నేనాయన్ని ప్రేమిస్తున్నా. (నిస్పృహగ లేచి నిలబడి) ఆయన్ని వివాహం చేసుకుంటానని వాగ్దానం చేసేను. ఏం జరిగినా.... ఎన్నిఅడ్డొచ్చినా—

నారా : (సుందర్‌వైపు తిరిగి) చాలా జాగ్రత్త పడ్డావన్నమాట ముందుగానే!

రమ : (ఉలిక్కిపడి) ఆయన్ని అవమానించకండి నాన్నాగారూ! (కాస్త ఆగి) మేం త్వరలోనే పెళ్ళిచేసుకుని తీరతాము. (సుందర్ ప్రక్కకివెళ్ళి నిలబడుతుంది.)

నారా : (ప్రక్కకి తిరిగి) అయితే మధ్యను నాతో చెప్పడ మెందుకు? మీయిష్టం మీది.

(కుడివైపుకు వెళ్ళబోతాడు.)

సుంద : డాక్టర్. (నారాయణరావు ఆగిపోతాడు.) నేను రమని ఎంతగా ప్రేమించినా, మీ ఆశీర్వాదం, అంగీకారం లేనిదే ఏమీచెయ్యలేను. అట్లాచెయ్యడం మాకెవ్వరికీ ఆనందం కూడా కాదు.

నారా : అంతేనా.?

సుంద : అవును.

నారా : అయితే నాల్గునెలలవరకు యీప్రసక్తి తీసుకురాకు. నేను రమతో సిమ్లావెళ్ళివస్తా యీలోగా.

రమ : నేనుకూడానా ?

నారా : అవును రమా ! నువ్వూ రావాలి, నాతో.

రమ : నేను ఎందుకు నాన్నా?

సుంద : నన్ను మరచి పోవాలని, రమా !

రమ : (వెంటనే) నాకు రావాలని లేదు నాన్నగారూ.

నారా : నాల్గునెలలు దూరంగా వుండటానికి భయపడుతున్నావా రమా ?

రమ : తిరిగి వచ్చినాక కూడా ఆయన్నే ప్రేమిస్తా నేను.

నారా : నీ కనుభవం చాలదు రమా !

రమ : (అవు నన్నట్లు తల వూపుతుంది)

నారా : అతన్ని పరీక్ష చెయ్యడానికి నీకిష్టం లేదన్నమాట.

రమ : అనవసర మంటాను.

నారా : కాదని నావుద్దేశం, (సుందర్ వైపు చూస్తాడు.)

సుంద : (రమవైపు 'ప్లీడింగ్‌గ' చూస్తూ) వెళ్ళి రా రమా ! మీ నాన్నగారితో సిమ్లా వెళ్ళిరా. నన్ను మాత్రం మరచి పోకు ... (కుడివైపు వెళ్ళిపోతాడు త్వరితంగ)

(వేగంగ కర్టెన్ జారుతుంది.)

# వారసురాలు

## [ రెండవ అంకం ]

[నాలుగు నెలల తర్వాత. అదేగది, ఒక వుదయం రాధమ్మ. రమ కూర్చుని మాట్లాడుకుంటూండగా తెర లేస్తుంది.]

రాధ : ఎట్లావుంది రమా మీ సిమ్లా ప్రయాణం?

రమ : చాలా బావుందత్తయ్యా! నాన్నగారి ఆరోగ్యం బాగా లేకపోడం మూలాన ఢిల్లీలోనూ, లక్నోలోనూ చూడవలసినవన్నీ చూడకుండానే త్వరితంగా వచ్చేసేం. ఒంటరిగా నీ కెలా తోచేదత్తయ్యా యిక్కడ....

రాధ : అట్లాగే (ముందుకు వంగి రహస్యంలాగ) అప్పుడప్పుడు సుందర్ వచ్చి కాస్సేపు కూర్చుని వెళ్ళుతూండేవాడనుకో.

రమ : (ఆతురతగా) నిజం! నన్ను గురించి ఏమంటున్నారాయన?

రాధ : ఏమంటాడు? నువ్వెప్పుడు తిరిగి వస్తావా అని ఎదురు చూస్తున్నాడంటే నమ్ము! ఉష్! మీ నాన్న....
(ఎడమనుంచి నారాయణరావు ప్రవేశం బనీనుతో ముఖం జ్వరం తగిలినట్లు కన్పిస్తూంటుంది. చలికి శాలువ కప్పుకుంటాడు.)

నారా : (నిలబడే సిగార్ బాండ్ క్రిందపారేసి, వెల్గించుకుని, వో సారి చుట్టూ చూచి)
సిగార్స్ ఎట్లా వుంటున్నాయి?

రాధ : ఏమో నాకేం తెల్సు - నన్నడుగుతావ్?

నారా : ఆ! గదిలో అక్కడక్కడ 'సిగార్ బాంత్సు' వుంటేను!
అయితే సుందరం ఎక్కడ?

రాధ : సుందరమా : ఓ....పాపం. ప్రొద్దున్నే వచ్చి, కాస్సేపు
కూర్చొని వెళ్ళిపోయేడు వెంటనే.

నారా : అట్లానా ! నేను లేక పోయినా, పాపం, యీ యింటిని
సత్రంలా వాడుకుంటున్నాడు అనుకున్నానులే (కూర్చుని
దగ్గుతాడు కొంచెం.)

రాధ : (లేస్తూ) వంటింట్లో ఏదో చప్పుడవుతోంది, చూచివస్తా
నుండు.... (వెళ్ళిపోతుంది ఎడమవైపుకు.)

రమ : సుందరాన్ని గురించి యింకా మీరిట్లా మాట్లాడతారని
నేననుకోలేదు నాన్నాగారూ. మీరు కోరినట్లే 'స్కీమ్లా'కి
వెళ్ళివచ్చేంకదా!

నారా : ఇన్నాళ్ళుగడిచినా అతనింకా నీ మనస్సులో వున్నాడంటే
నేను చేసేదేమీలేదు. కొన్నికొన్ని విషయాల్లో సొంత
కూతురికి గూడా సాయపడలేం కాబోల్ను!

రమ : మీ హృదయం మారిందని సంతోష పడ్డాను.

నారా : నేనూ అట్లాగే పొరబడ్డా (ఆగి) అయితే ఎప్పుడో వక
ప్పుడు అతనితో వెళ్ళిపోతావు కాబోల్ను !

రమ : నన్నాయన - అంగీకరిస్తే!

నారా : (ఉక్కిరిబిక్కిరై దగ్గుతూ, సిగార్ను అవతల పారేసి)
అంగీకరిస్తే! (నవ్వి) నాలుగు నెలలక్రితం వట్టి మొద్దువి
నువ్వు. ఈ ప్రయాణం వల్ల ఎంతగానో మారిపోయేవు.

(వ్యంగ్యంగ) దీనికి నా కాతను ఎంతకృతజ్ఞుడో చూడాలిక !

రమ : (చిరునవ్వు వదలుతుంది.)

నారా : అనుకున్న యాభై వేలు లేని లోపాన్ని నీ తెలివి తేటలతోను, నీ వద్దనున్న నీ 5 వేలతోను సర్దుకోవాలి నువ్వు !

రమ : నన్నాయన డబ్బుకోసం కోరడంలేదునాన్నా.

నారా . (కొంచం కోపంగా )కాదూ? మరి దేనికి రమా!

నీ అందానికి మురిసా? నీ అసాధారణ అవివేకానికి అదిరా? నీ మాటకారి తనానికి భ్రమసా?

రమ : నన్నాయన ఆరాధిస్తున్నారు........

నారా : అంత వరకూ నిన్ను నొప్పించకుండా నిజం గ్రహింప చేద్దామను కున్నా. కాని ప్రయోజనం లేకుండా వుంది. ఈ పట్టణంలో ఎందరు అందమైన యువతులు లేరు? .... నువ్వే ఎందుకు కావలసి వచ్చేవు అతనికి....ఆలోచించు.

రమ : నేనంటే ఆయనకి ఆకర్షణ....

నారా : అవును. నీ కంటె వివేకవతులు. సౌందర్యవతులు వంద మంది వున్నా వాళ్ళందర్నీ మించని గొప్ప ఆకర్షణం ఒకటి నీ వెనక వుంది కనక!

రమ : (భయంగా) ఏమిటీ....ఏమిటది!

నారా : నీతో వచ్చే నీ పదివేలూ;

రమ : (ముఖాన్ని చేతుల్తో కప్పుకొని) నాన్నగారూ....

నారా: నువ్వు నమ్ముతావని కూడా నేను అనుకోలేదు. ఇంత వయస్సు వచ్చినా నువ్వు నేర్చు కున్నది ఒక్కటే రమా! (బల్లమీది embroidery ఎత్తి చూస్తూ) యిదొక్కటే! (క్రింద పెట్టేస్తాడు) మీ పెళ్ళికి నేను రాలేను కనక నా ఆశీర్వచనాలు యిప్పుడే తీసుకోడం మంచిది (లేచి, తలని ప్రేమతో నిమిరి ఎడమ వైపుకు వెళ్ళిపోతాడు.)

[రమ విచారంతో కుమిలి పోతూ కూర్చొని వుంటుంది. ఎడమ నుంచి రాధమ్మ నెమ్మదిగా వచ్చి, డాక్టరు వస్తూన్నాడేమోనని చూస్తూ.]

రాధ : (రమతో నెమ్మదిగా, రహస్యంలాగ) రమా! నీకో శుభవార్త....(రమ తలెత్తదు,) చాలా గొప్ప విషయం రమా... !

రమ : (రాధమ్మని అప్పుడే చూచినట్లు) అత్తయ్యా! సుందర్ నన్నింకా ప్రేమిస్తూన్నాడంటావా? (రాధమ్మ మాట్లాడ కుండా కుడివైపుకు నడిచి బయటవున్న సుందర్‌తో రమ్మని చెయ్యి వూపుతుంది. రమ విచారంగ తల వంచు కునే కూర్చుని వుంటుంది. సుందర్ చప్పుడు చెయ్య కుండా వచ్చి, రమ వెనక నిలబడి)

సుంద : రమా!

రమ : (స్వప్నంలో ఏదో స్వరాన్ని విన్నట్లు కళ్ళెత్తి చుట్టూ చూచి, నిజమని గ్రహించి) ఓ····సుందర్.

సుంద : (రమ చేతుల్ని పట్టుకుని ముందుకొచ్చి, కుర్చీని దగ్గిరగా లాక్కొని కూర్చుంటూ) అవును నీ సుందర్....

[రాధమ్మ తను చేసినపనికి చాలా గర్విస్తున్నట్లు వకసారి యిరువురి వంకచూచి, ఎడమకి వెళ్ళిపోతుంది.]

రమ : సమయానికి వచ్చేవు సుందర్....

సుంద : నిన్ను చూడందే యిక వుండలేక వచ్చేసేను. నీమనస్సు మారలేదు కదా రమా?

రమ : లేదు సుందర్! ఎట్లా మారుతుంది?

సుంద : మనస్సు మార్చుకుంటావేమోనని భయపడ్డా రమా!

రమ : (ఆనందంగా ఆతనిని ఎగా దిగా చూస్తూ) నువ్వేమీ మార లేదు సుందర్! పూర్వంలానే వున్నావు.

సుంద : నాల్గు నెలల్లోనే? అయితే మీనాన్నగారి ఆరోగ్యం మారినా మనస్సు మారలేదటగా! పోన్లే మీఅత్తయ్య మన 'ప్లాను'

రమ : ప్లానా? ఏం ప్లాను,

సుంద : మనం వెళ్ళిపోవడం గురించి.

సుంద : అవును. రేపురాత్రి! ఈ దగ్గరలోనే వున్న వక పల్లెటూర్లో నాకు తెల్సిన మిత్రుడున్నాడు. మనకి కావలసిన సాయం చేస్తాడు. (రమ కొయ్యలా, మాట లేకుండా నిలబడి పోతుంది) ఏం రమా! నీ ఇష్టం లేదా?

రమ : ఓ! నీ యిష్టమే నాయిష్టం. నన్నేం చేయమంటే అది చేస్తా.

సుంద : నా స్నేహితుని కారొకటుంది. అందులో రేపురాత్రి 10 గంటలకల్లా మీగుమ్మం ముందు వచ్చి ఆగుతాను. నువ్వు

పెట్టెలు అవీ్వ సర్దుకొని సిద్ధంగా వుండు. అక్కడే పెళ్ళి చేసేసుకొని మద్రాసువెళ్ళి కొన్నాళ్ళు గడపి తిరిగి వద్దాం!

రమ : ఓహో! సుందర్! (అతని చేత్ని ఆనందంగా నొక్కుతుంది.)

సుంద : నాప్లాను ఎట్లా వుంది?

రమ : అద్భుతంగా వుంది....అన్నట్లు లకోన్నినుంచి నీ కోసం గుండీలు తెచ్చేను....సుందర్!

సుంద : (చప్పగా) గుండీలా!

రమ : అవును బంగారపువి! చాలా అందంగా వున్నాయి. (ఆగి) లోపల పెట్టెలో వున్నాయి. రేపు చూద్దువుగానిలే....ఏం?

సుంద : పిచ్చి రమా (దగ్గరకు తీసుకుని చెంపలు నిమురుతాడు)

రమ : (ఏదో ఆలోచిస్తున్నట్లు) సిమ్లా వెళ్ళిన దగ్గరనుంచి నాన్నగారికి జ్వరం తగుల్తూనే వుంది. నిన్నటి నుంచి కొంచెం ఆందోళనగా వుందనుకో పరిస్థితి. రేపాయన మేల్కొని వుంటే ఎట్లా సుందర్.

సుంద : పోనీ ఎల్లుండి

రమ : ఆ. వద్దు ఇక్కడ నేనింక వక్క క్షణం ఆగలేను సుందర్! ఎట్లాగో వకలాగ నేను వచ్చేస్తానుగా.

సుంద : ఇంకా వకటి, రెండు రోజులు యింతేగా!

రమ : ఒద్దు- వద్దు- ఇక నే నుండలే నిక్కడ. నే పడే బాధ నీకు తెలియదు. (ఉన్నట్లుండి ఉద్వేగంగా) ఇవ్వేళనే వెళ్ళిపోదాం.... సుందర్.

సుంద : ఇవ్వేళనా ? ఎట్లా ?

రమ : ఏట్లాగో వకలాగ. నా పెట్టె, 'బెడ్' ఎక్కడి పక్కడ అట్లాగేవున్నాయి యింకా. చప్పుడన్నా కాకుండా వెళ్ళిపో వచ్చును. నాన్నగారుకూడా.... ఎక్కడో చివర గదిలో పడుకుని వున్నారు. సుందర్.... నిన్ను బ్రతిమాల్తా సుందర్....నన్ను నిజంగా నువ్వు ప్రేమిస్తూంటే యివ్వే ళనే తీసుకుపో.

సుంద : ఎక్కడికి వెడదామని - ఇప్పటికిప్పుడు.

రమ : మీ స్నేహితుడి దగ్గిరికే. ఆ పల్లెటూరే. ఓరోజు ముంద రయితే ఆయనవద్దంటాడా? నే నిక్కడిక వుండలేను సుందర్....

సుంద : (నిశ్చయాని కొచ్చినట్లయి) సరే. కానియి. ఇవ్వేళనే వెడదాం, (గడియారంచూచుకొని) ఏడవుతోంది నేను వెళ్ళి పదింటికల్లా వచ్చేస్తా కారుతో. నువ్వు సిద్ధంగా వుండాలి, నే వచ్చేసరికి. సరేనా?

రమ : ఓ....తప్పకుండాను.

సుంద : అయితే నువ్వు రాయాల్సిన వుత్తరం కాస్త ఆలోచించి జాగ్రత్తగ వ్రాయాలి సుమా.

రమ : ఉత్తరమేమిటి సుందర్.

సుంద : మీనాన్నగారికి ఓ వుత్తరమన్నా రాసి పెట్టవేమిటి? పోనీ నేను రాసేదా నీకోసం ?

రమ : అక్కరలేదు.

సుంద : పోనీ నువ్వే రాయి. చాలా తెలివితేటల్తో రాయాలిసుమా

దాన్ని. అది చదవగానే మీనాన్నగారి హృదయం ద్రవిం చాలి. నీకు ఆయన మీదున్న భక్తి, గౌరవాలు వుట్టి పడేట్లు వ్రాయాలి.

[కాగితంకోసం వెతుకుతూంటాడు డ్రాయరుమీద].

రమ : నేనేమీ రాయను.

సుంద : నువ్వేంరాయవొద్దులే. మనం యిద్దరం, రాద్దాం క్షమించ మని.

రమ : ఒద్దు సుందర్. అనవసరం అదంతా. మనల్నాయన ఎన్నటికీ క్షమించరు. ఎందుకో నాకుతెల్సును కూడాను.

సుంద : (ఆశ్చర్యంగ) ఎందుకు రమా ?

రమ : (ఆగి) నాన్నగారికి యిష్టంలేదు నేనంటే.

సుంద : (రమకి దగ్గిరగా వస్తూ) నిజంగానా రమా !
ఏం మాటలు అవ్వి!

రమ : నిజంగానే.

సుంద : ఎన్నటికీ కాదు! ఆయననుకున్నట్లు జరగలేదని మొదట్లో కొంచెం కోపంగా వుంటే వుండొచ్చు. కొన్నాళ్ళు పోయేక మనల్ని తప్పక క్షమిస్తారు రమా!

రమ : ఎన్నటికీ జరగదట్లా. మీకాయన సంగతి తెలీదు.

సుంద : నా వాక్యం మీద విశ్వాసం వుంచవన్నమాట!

రమ : ఉంచుతా సుందర్:....తప్పక వుంచుతాను.

సుంద : ఎందరు తండ్రులకి ఎన్నిమార్లు కోపాలు రావడంలేదు, ఎన్నిమార్లు పోవడంలేదు-ముఖ్యంగా వివాహ విషయాల్లో!

రమ : అవుననుకో. కాని నేనంటే ఆయన కసలు యిష్టం లేదు సుందర్!

సుంద : ఎందుకు లేదు! ఉండబట్టేగా ఆయన నిన్ను కాపాడా లని యింత ఆదుర్దా పడటం!

రమ : లేదు సుందర్. ఈ వక్క విషయంలోనూ నేను పొర బడటం లేదు. ఇందాక ఆయన మాట్లాడుతూంటే గ్రహించ గగ్లేను, నన్నాయన ఎంతగా అసహ్యించు కుంటున్నదీని.

సుంద : అసహ్యించుకోడమా?

రమ : (విన్పించుకోకుండా) నన్ను నువ్వు ఎన్నడూ అస హ్యించుకోవు గదూ సుందర్ ...(అతని చేతిని తన చేతుల్లోకి తీసుకుంటుంది.)

సుంద : ఎన్నడూ కూడా రమా!

రమ : ప్రాణం పోయినా, ఆయన్ని యిక ఏమీ అడగను. .... ఆయన వద్దనుంచి ఏమీ ఆశించను కూడాను. మనం స్వతంత్రంగా హాయిగా జీవిద్దాం! ఆయన ఆస్తిని ఆయన్నే వుంచుకోని.

సుంద : (ముఖం పాలిపోగా) తప్పు రమా....అట్లా అనకూడదు ఆయన మనల్ని క్షమిస్తారు.

రమ : క్షమించక పోయినా ఫర్వాలేదు. ఏమిటా శబ్దం....నాన్న గారు లేవ లేదు కదా....

సుంద : మరి నేను వెళ్తా రమా!

రమ : పదింటికల్లా యిక్కడుండాలి సుమా!

సుంద : (ఆలోచిస్తూ) అట్లాగే.

రమ : నాదేం ఆలస్యముండదు. నీదే ఆలస్యం .... త్వరగా వచ్చేయి సుందర్.

సుంద : (లేచి చిర్నవ్వు తెచ్చుకొని) రమా .... మీ నాన్నగారు నిన్నంతగా ఎట్లా అసహ్యించుకోగలరు రమా! ఆయన మనల్ని క్షమించి తీరుతారు.

రమ : ఆయన క్షమించినా నేను—

సుంద : ఓ ... అట్లాగా ... అర్థ మయ్యింది. నేను వెళ్ళి వచ్చేస్తాను. (వెళ్ళిపోతాడు.)

(తెర రెండు నిమిషాలు పాటు వాలి, వెంటనే లేస్తుంది, 3 గంటల కాల వ్యవధిని సూచిస్తూ)

[తెర లేచే సరికి గదంతా చీకటిగా వుంటుంది. కుడి చేతితో చిన్నబుడ్డి దీపంతో, ఎడమచేతిలో సంచితో రమ ప్రవేశం ఎడమనుంచి. అడుగులో అడుగులు వేసు కుంటూ చప్పుడు కాకుండా బల్లపైన దీపాన్నివుంచి, సంచీని కుర్చీపై వదలి, తిరిగి ఎడమవైపుకు వెళ్ళిపో తుంది. ఒక్కక్షణంలో తిరిగి, తోలు సూట్‌కేసుతో వస్తుంది. ఈరెండూ నేలపైనుంచి సంచిలోని చేతి రుమాలుతో ముఖం తుడుచుకుంటూండగా, కారు హారన్ విన్పిస్తుంది దూరంగా. రమ ఆతృతగా కుడివైపునడిచి, నిలబడి కిటికీలోంచి చూస్తుంది. కారు తిన్నగా వెళ్ళి పోతుంది. ముఖంలో వక్కక్షణం నిరాశ. ఆమె అట్లాగే

నిలబడి వుండగా రాధమ్మ ప్రవేశం ఎడమనుంచి. రమనిచూచి ఆశ్చర్యంగ ]

రాధమ్మ : రమా!

రమ : (వెనక్కి తిరిగిచూచి) హుష్! (ముక్కుమీద వేలు వేసుకుంటుంది.)

రాధ. ఎంచేస్తున్నావు రమా!

రమ : ఏంలేదు అత్తయ్యా! నువ్వువెళ్ళి పడుకుందూ.

రాధ : పడుకుంటాగాని ఏమిటిదంతా (బెడ్ వంక చూస్తుంది.)

రమ : సుందరం నేనూ వెళ్ళిపోతున్నాం అత్తయ్యా. (దగ్గరకు నడుస్తుంది.)

రాధ : నిజంగానే-? కాని రేపుకదా........

రమ : ఇష్! (ఏదోకారు చప్పుడువిని కిటికీ వద్దకు సంచిపట్టుకుని పరుగెడుతుంది.)

రాధ : (రమ పొరబడిందని తెల్సుకున్నట్లు) రమా! నువ్వుపొర బడినట్లున్నావు....అతను చెప్పింది రేపని రమా!

రమ : (చిరునవ్వుతో) లేదు. ఇవ్వేళనే నాతో చెప్పేరు. ఇంకో పావుగంటలో వచ్చేస్తారు. (సంతోషంగా నవ్వుతుంది.)

రాధ : ఈసంగతి నాతో చెప్పలేదేం మరి?

రమ : చెప్పడానికి టైం ఏదీ? సాయంత్రమే అనుకున్నాం.

రాధ : పెళ్ళికూడా యిప్పుడేనా మరి?

రమ : అవును. వారికితెల్సిన వోమిత్రుడున్నారట దగ్గరున్న పల్లె టూర్లో. తిన్నగా అక్కడికే వెడతాం. (కిటికీవద్దనుంచి వచ్చేస్తుంది.)

రాధ : (ముక్కుమీద చెయ్యివేసుకుని) అంతా బాగానేవుంది. కాని ఎంత ధైర్యమే!

రమ : ఉండు. ఏదో బండీ ఆగినట్లుంది. (ఆగివింటుంది) కాదులే. (కిటికీవైపు నడుస్తుంది)

రాధ : ఎంతసేపు చెయ్యాలో ప్రయాణం? కాస్సేపు నిద్రన్నాపో కార్లో ఆనక దార్లో తినడానికి.... ...

రమ : ఉ. అట్లాగేలే. (రాధమ్మవైపుతిరిగి, కిటికీవద్దనుంచే) యిక యీకిటికీ వద్ద యిట్లా నిలబడను కాబోల్ను!

రాధ : ఎందుకు నిలబడవే. పిచ్చిగాని.

రమ : నీకుతెలవదు అత్తయ్యా! ఈగుమ్మం తొక్కలేనిక.

రాధ : నేను గ్యారంటీ యిస్తా—సంవత్సరమన్నా తిరక్కుండా మళ్ళీయిక్కడుండవూ! మీనాన్న నిన్నుచూడకుండా వుండగలడా అసలు?

రమ : నీకు తెలవదు. ఆయన్ని మళ్ళీ యీజీవితంలో చూడను.

రాధ : నీకు మతేమైనా పోయిందా?

రమ : (ముందుకొచ్చి బల్లమీద గడియారంచూసి) 10-15.

రాధ : ఇటురా! మాటే. (కిటికీవద్దకి వెడుతూంటుంది రమ) ఏమిటి నీవుద్దేశం.

రమ : (కిటికిలోంచి బయటకు చూస్తూ) నేనూ నాన్నగారూ, వకర్నొకరం అమితంగా అసహ్యించుకుంటున్నాం అత్తయ్యా.

రాధ : కాని నీగోతిని నువ్వే తవ్వుకుంటున్నావు. బోలెడు ఆస్తిని కాలతన్నుకుని!

రమ : మాకేంఫర్వాలేదు. సుందరంకూడా అన్నాడు.

రాధ : సుందరంతో చెప్పావా యీ ఆస్తిసంగతి?

రమ : (రాధవైపు తిరిగి) అవును. పరిస్థితి అంతా ముందుగానే చెప్పేను.

రాధ : ఓ! ఏంపని చేసేవు రమా! ఎందుకు చెప్పేవు?

రమ : ఏం? ఎందుకు చెప్పకూడదు? ఇప్పుడేం?

రాధ : ఆహా ...ఇప్పుడే ఎందుకు చెప్పాలిసొచ్చింది రమా!

రమ : ఆయన నాకు కాబోయే భర్త. ఆయనతో చెప్పద్దా అన్ని సంగతులూ. (కూర్చుంటుంది)

రాధ : ఆగవల్సింది, పెళ్ళయేవరకన్నా చెప్పకుండా ఆగవల్సింది రమా!

రమ : రేపు అయిపోతూంది గదా.

రాధ : నిన్ను....నిన్ను అర్థం చేసుకున్నాడా ఆతను?

(వీధిలో దూరంగా కారు చప్పుడు)

రమ : అదిగో....వచ్చేసేరు. (సూట్‌కేసు, సంచీ తీసుకుని కిటికీ వద్ద ఆగి చూస్తుంది. అక్కడే ఆగిపోతుంది. నెమ్మదిగా వెనక్కి వస్తూ) తిన్నగా వెళ్ళి పోయింది. (సూట్‌కేసును, సంచీని కింద పడేసి కుర్చీలో కూలబడు తుంది.)

అత్తయ్యా! ఆతనితో ఆస్తిసంగతి ఎందుకని చెప్పకూడ దన్నావు?

రాధ: (ఎత్తినBed ను దించేసి) నువ్వెంత పిచ్చిపిల్లవు రమా! కొంచెంకూడా తెలివి వుపయోగించలేక పోయేవుకదా? (వేరే కుర్చీలో కూర్చుంటుంది)

రమ: తెలివా? ఏవిషయంలో?

రాధ: మీనాన్న ఆస్తివిషయం? సుందరందగ్గిర? అనుకున్న యీసంబంధం కాస్తా చెడిపోతే........

రమ: చెడిపోడం.... ఇంకో మూడుగంటల్లో మాయిద్దరి పెళ్ళి జరుగుతూంటుంది అత్తయ్యా!

రాధ: నేనూ అల్లాగే జరగాలని కోరుతున్నా.

రమ: కోరడం! (నెర్వస్‌గ నవ్వుతూ) ఓఅరగంటేగా ఆలస్యం అయ్యింది! ఒస్తూవుంటారీపాటికి........

రాధ! సుందరాన్ని నేనూ ఎరుగుదును రమా!

రమ: (కోపంగా) నువ్వు ఎరుగుదువు అంతే. నేను ప్రేమిస్తు న్నా ఆయన్ని.

రాధ: అవొచ్చు. నువ్వు నిష్కారణంగా యాభయి వేలూ పోగొట్టుకొని దారిద్ర్యం అనుభవించడం అతని కిష్టం లేక పోవచ్చు.

రమ: దారిద్ర్యం! మాకు దారిద్ర్య మేమిటి అత్తయ్యా! మేం రెక్కల కష్టంతో స్వతంత్రంగా బ్రతకగలం.

రాధ : రావని నువ్వంటావు. అతను అనుకోవద్దూ!

రమ : (కోపంగా) అత్తయ్యా! (నెమ్మదిగా) నాన్న అను కున్నట్లే నేను మొద్దుననీ, పనూపిననీ. నువ్వు అనుకుం టున్నావు. కాని పొరబాటువి! సుందరం నన్ను ప్రేమిస్తు న్నాడు (శూన్యంలోకి చూస్తూ) అతని భవిష్యత్తు నేను. అతని సర్వస్వాన్ని నేను!

రాధ : జాలిగా ఓ.... రమా!

రమ : (రాధవైపు వంగి) అవును. అతని సర్వస్వం ...నేనే! నేనే! అతనే చెప్పేడిది. నేను సుందరి నని అనుకుంటు న్నాడతను. అతను నన్ను కోరుతున్నాడు. ఇప్పేళనే వెళ్ళి పోదామని అన్నాడతను. (ఆగి) ఏదో గుర్తు కొచ్చి నట్లు, బాధగా) కాదు, నేనన్నాను ఆమాట.
(ఏదో ఆశతో) కాని అతను అంగీకరించాడు. అట్లాగే నన్నాడు. ఒస్తాడతను ...నేను లేందే వుండలేడతను.

రాధ : అవును. నువ్వతని జీవనాధారానివయ్యే!

రమ : అత్తయ్యా! (అని కందిపోయిన ముఖంతో చెయ్యెత్తు తుంది. తిరిగి చేతిని దించేస్తుంది.)

రాధ : (జాలిగా) రమా! బహుశా అతను వస్తూవుండొ చ్చును. యీసరికి

రమ : బహుశా నా! (ముఖం ప్రక్కకి తిప్పుకొని, బాధతో) అట్లా అనొద్దు అత్తయ్యా....

రాధ : అనుకోడానికి యింకేముంది కనక!

రమ: నేను భరించలేనిది ...ఇంకో నిమిషం కూడా భరించ లేను. ఆతను వస్తాడు వచ్చి తీర్తాడు. వచ్చి తీరాలి.

రాధ: (లేచి రమవద్దకు వచ్చి, భుజాలు నిమురుతూ) ఏమిటి పిచ్చిగానిఎత్తుతూందా! నెమ్మది—

రమ: (వినిపించుకోకుండానే) ప్రేమ లేకుండా ఎవరు బ్రతుక గలరు? ఎవ్వరైతేనేం నన్ను ప్రేమించాలి. నన్ను కోరాలి.

(జేబు రుమాలును నేలను పారేసి కుర్చీలోనే కూర్చుని వుంటుంది, ముఖం వంచుకొని)

రాధ: ఊరుకో రమా!

రమ: ఊరుకునే వున్నా....ఆయన స్వరంలో తప్పితే నేనింత వరకు కరుణ అనేదే ఎరుగను.

రాధ: రమా! నువ్వేనా యీ మాటలు అనేది.

రమ: అవును. ఎందుకనకూడదు? ఇంతవరకు నేను తెల్సుకో లేదనేనా యీ విషయం? అంత మూఢురాల్నా నేను? మూఢులకు హృదయం కూడా వుండదు కాబోల్ను.

రాధ: (దగ్గరగా వచ్చి తలనిమురుతూ) ధైర్యంగా వుండాలి రమా!

రమ: (తల వంచుకొని, ఆయనే ధైర్యం నాకు. ఆయన ప్రేమించేరు నన్ను—(ఏడుస్తుంది)

రాధ: ఊరుకోయిక. ఆతనెందుకు రాలేక పోయాడో చెప్పా నుగా!

రమ : ఆయన రాక పోతే నేనెట్లా బతకాలో కూడా చెప్ప త్తయ్యా....

రాధ : నేనున్నాను. మీ నాన్న వున్నాడు, ఇంకేం కావాలి?

రమ : అవును కావల్సింది నాకేముంది? ఎప్పుడూ ఏమీ లేదు. (ఆగి) సుందరమే మోసం చేస్తే యిక నాజీవితంలో నన్నె వ్వరూ ప్రేమించటం లేదని తెల్సుకోగలను. మీరెవ్వరూ కూడా ప్రేమించలేరు నన్ను. (పక్క శణం శబ్దం కోసం విని)

రాధ : (ప్రక్కనే కూర్చుని తలనిమురుతూ) రమా!

రమ : (రాధమ్మని తోసేస్తూ) ఒదలండి.... నన్నొంటరిగా వదలండి.

రాధ : ఏమిటింత పిచ్చి....! ఈ ప్రపంచం చాలా విశాలం.రమా!

రమ : ఆతనికి కావల్సిన డబ్బే. యితరులకీ కావలిసొస్తుందీ విశాల ప్రపంచంలో. నా కెవ్వరూ అక్కరలేదు. జీవి తాంతం ఆయన్నే ప్రేమిస్తా....

రాధ : ఓదార్చడం కూడా ఓదార్చ నీయదే మమ్మా!

రమ : కావలలిసింది ఓదార్పు కాదత్తయ్యా ... (మాట్లాడలేక దిగాలపడి వుంటుంది. రాధమ్మ ఓదార్చ యత్నిస్తూండగా బయట అడుగులు చప్పుడు విని, యిద్దరు లేస్తారు ఆదుర్దాగా. రమ ప్రక్కకి తిరిగి, త్వరితంగా కళ్ళు తుడుచుకుంటుంది.)

[డాక్టరు నారాయణరావు ఎడమనుంచి ప్రవేశం. ముఖమంతా జ్వరంతో పాలిపోయి వుంటుంది. నెమ్మదిగా వచ్చి బల్లను పట్టుకుని నిలబడతాడు. కుడిచెయ్యి గుండెలపై వుంటుంది. రమ ఎడమకి వెళ్ళి పోతుంది.]

నారా : ఇంకా నిద్ర పోలే? కొంచెం ఆగు తల్లీ: నీతో మాట్లాడాలి. (రాధమ్మ వెళ్ళిపోబోతుంది.) నువ్వూ వుండు! .... మీరిద్దరూ తెల్సుకోడం మంచిదీసంగతి. నావంట్లో ఏమీ బావుండటం లేదు. యీమధ్య, బ్రతకడం కష్టమే అయినా బ్రతుకుతాననే వుద్దేశంతోనే మీరు ప్రవర్తించాలి,

రాధ : అదేమిటి నారాయణా! తప్పు! కాస్తజ్వరానికి అల్లా అనకూడదు.....అదే పోతుంది.

నారా : అవును అదే నేను చెప్పేది కూడాను.

రాధ : (కళ్ళనీళ్ళు తిరుగు తూండగా మాట్లాడలేక పోతుంది.)

నారా : డాక్టరు సుబ్బారావుకు వోసారి రేపు వుదయమే కబురు పంపించు వచ్చి చూస్తాడు. ఈలోగా ప్రక్క అది దులిపించి కాస్త శుభ్రం చేయించు.

రమ : పక్క సంగతి నేను చూస్తా నాన్నగారూ.

(వెళ్ళ బోతుంది)

నారా : నువ్వొద్దు. మీఅత్తయ్య చూస్తుంది.

(రాధమ్మ వెళ్ళిపోతుంది-ఎడమకి)

నీతో మాట్లాడాలి రమా! మీ అత్తయ్య కంటె నువ్వు

చాలా ధైర్యస్థురాలివి. మీ అత్తయ్య చూడు కళ్ళనీళ్ళు పెట్టుకోబోయింది.

రమ : అవొచ్చు.

నారా : (కూర్చుంటూ) నిన్ను చూసి యీనాడు గర్వ పడుతున్నా రమా! నువ్వు బుద్ధిమంతురాలివనీ, ధైర్యస్థురాలివనీ తెల్సుకోగలిగాను. యీ పరిస్థితుల్లో....నువ్వంటే ఎంతగా గర్విస్తున్నానో చెప్పలేను.

రమ : నిజంగానేనా నాన్నగారూ!

నారా : నిజంగానే తల్లీ. (సూట్ కేసు, సంచీని చూస్తాడు.)

రమ : ఆయన నన్ను మోసగించేరు–నాన్నా.

నారా : ఏమిటి....

రమ : సుందరం నన్ను మోసగించేడు.

నారా : (విచారంతో మాట్లాడలేకపోతాడు.)

రమ : ఇంకా నన్ను చూసి గర్విస్తున్నారా నాన్నగారూ!

నారా : (బాధగా) ఓ....రమా (దగ్గరకి వంగి తల నిమురబోతాడు. రమ దూరంగా జరిగి)

రమ : నామీద జాలిపడకండి. మీదృష్టిలోనే నన్నుతనూ చూడబోయేడు. దానికి మీరు చాలా గర్వించాలి!

నారా : రమా! నేను చాలా ఇబ్బుస్థితిలో వున్నా, నన్ను బాధించడం న్యాయంకాదు.

రమ : మిమ్మల్ని నేను ద్వేషించలేకుండా వున్నా నాన్నగారూ!

నారా : (Shock అయి) సుందరం జారి పడకుండా కాపాడ యత్నించి నందుకే కదూ యీకృతజ్ఞత!

రమ : ఎన్నటికీకాదు. మీరాతనితో అట్లాప్రవర్తించిన కారణం కూడా తెల్సుకోగలిగాను.

నారా : నేను చేసింది పొరపాటు కాదని తెల్సుకున్నందుకు సంతోషంగా వుంది.

రమ : నామీదున్న ప్రేమ కాదు, మీప్రవర్తనకి కారణం: నామీదున్న అసహ్యం. నిజమిదే కదూ!

నారా : ఇప్పుడు కాకపోయినా నేనుచేసిన వుపకారం తర్వాతనైనా తెల్సుకుంటావు.

రమ : తర్వాతకాదు నాన్నా— ఇప్పుడే తెల్సుకున్నా. మీరునన్ను దగా చేసేరు. ప్రేమిస్తున్న వాళ్ళనికూడా ప్రేమించనియ్యలేదు మీరు!

నారా : పిచ్చిపిల్లా,! సుందరం నిన్ను ప్రేమించటం లేదు.

రమ : ఇప్పుడే తెల్సుకుంటున్నా ఆవిషయం.

నారా : ఎప్పుడో, తర్వాత తెల్సుకోడంకంటె యిప్పుడే తెల్సుకోడం మంచిదికదూ!

రమ : మీతో, జ్ఞానం వచ్చినప్పటినుంచీ వుంటూన్నా నన్ను మీరు అసహ్యించు కుంటున్నారని యీనాటివరకు తెల్సుకోలేక పోయేను. (ఆగి) అతనయినా మీకంటె ఎక్కువ హాని కల్గించే వాడు కాదేమొ!

నారా : ఇందుకేనా రమా, నిన్నింత పెద్దదాన్ని చేసింది!

రమ : (మాట్లాడదు.)

నారా : రమా! ఇటుచూడు. చూస్తూ, చూస్తూ చేతులార, అతన్ని నీజీవితం నాశనం చేయనిస్తానా? నువ్వింకా అదృష్టవంతురాలి వనే నా నమ్మకం. నమ్మకమైన చక్కటి యువకుడే నీకు దొరక్కపోడు, నీకుసౌఖ్యం——

రమ : (అడ్డొచ్చి) యాభయి వేలతో పాటుదొరుకుతుంది. అంతేగా!

నారా :అవును. నేను ఎన్నిన కుర్రాణ్ణి బుద్ధిగా పెళ్ళిచేసుకో అంగీకరిస్తే!

రమ : (లేచి నిలబడుతూ) ఎప్పణ్ణో కొనుక్కోవలసి రావడమే వచ్చిననాడు. సుందరాన్నే కొనుక్కోడం చాలా మంచి దనుకుంటాను.

నారా : (క్రోధంగా) రమా!

రమ : (చాలా శాంతంగా) అవమానంచేసేనా నాన్నగారూ!

నారా: రమా! అతన్ని మరచి పోయానని వాగ్దానం చెయ్యి.

రమ : నావల్లకాదు. క్షమించండి.

నారా : ఎందుకుకాదు. అతను మోసగాడని నువ్వూ తెల్సుకున్నావుగా.

రమ : నేను ఏ వాగ్దానమూ చెయ్యలేను.

నారా : ఎందుకంటాను.?

రమ : చెప్పలేను.

నారా : (కోపంగా) అయితే నేను నా'వీలును' మార్చాలిసొస్తుంది.

రమ : అవును మార్చండి. ఇప్పుడే మార్చండి.

నారా : నాయిష్టమొచ్చినప్పుడు మారుస్తా.

రమ : కాదు. శక్తివున్నపుడే మార్చడం మంచిది. (పేటలు వద్దకువెళ్ళి, Pen. కాగితం తెస్తుంది)

నారా : రేపు చూస్తా ఆపని,

రమ : ఏమో, రేపు ఎట్లావుంటుందో ఎవరు చూసేరు!

నారా : తొందరపడి అన్నానురమా! కొంచెం ఆలోచించనీ.

రమ : (కలం కాగితం అందిస్తూ) ఆలోచించేందుకు ఏముంది? నేను మీకు వాగ్దానం చెయ్యలేదు కనుక, మీఆస్తిని నేను అనుభవించడానికి వీలులేదు.... నిజమే!

నారా : (నిస్పృహతో) ఒక్కగాను ఒక్కకూతుర్ని నేను నాశనం చెయ్యబోవటం లేదురమా! (దగ్గుతాడు.)

రమ : నాకింకా అయిదువేలుంటాయి నేనెందుకు నాశనమవుతాను-నాన్నా. మీద్రవ్యాన్ని మీకునచ్చినరీతిగా వుపయోగపడనీయండి. నాకొదిలితే ఆద్రవ్యంకాస్తా ఎవరి జేబులోకి పోతుందో మీకు బాగా తెల్సుగా. చిరునవ్వునవ్వుతుంది.)

నారా : జబ్బులోవున్న నన్ను ఎత్తి పొడపడం భావ్యంకాదు.

రమ : (కాగితాన్ని బల్లపైనపెట్టి రాస్తూ) ఏం వ్రాయదల్చుకున్నారో చెప్పండి-నేను వ్రాస్తా పోనీ ... (రాయబోతుంది.)

నారా : వద్దురమా (కాగితాన్ని లాక్కుంటూ) అట్లా ఎన్నడూ జరగదు....జరగబోదు. (గుండెల్ని బాధతో అదుముకుంటాడు-వక్కక్షణం.)

T4055

రమ : మీరుచెయ్యరు. నాకుతెల్సును. ఈఅందమైన యింట్లో గర్వంగా శాశ్వతంగా బోలెడు ఆస్థితో నేనిట్లా పాతుకు పోవాలని మీవుద్దేశం. నన్నెవరూ ప్రేమించకూడదు. నేనెక్కడికీ వెళ్ళకూడదు! నాబ్రతుకిట్లా అవ్వాలనేగా మీకోరిక? కాని నాన్నగారూ....నేను సుందరంతో కలిసి మీఆస్తి అంతా తగలెయ్యొచ్చు. బాగా ఆలోచించుకోండి.

నారా : నాకేం తెలియదు. నీయిష్టంవచ్చినట్లు చేసుకో యీడబ్బంతా.

రమ : ఆలోచించుకుని మరీ వక నిశ్చయానికి రండి.

నారా : (నెమ్మదిగా లేస్తూ) నేనేమీ ఆలోచించలేనిక.

రమ : చెయ్యిదాటకుండానే జాగ్రత్త పడటంమంచిది.

నారా : (నడుస్తూ) ఏమో ఎట్లా జరుగుతుందో........ (ఆయాసంతో) జరగనీ!

రమ : నిజం నాన్నగారూ ....ఏంజరుగుతుందో....ఎవరికి తెల్సు. (దగ్గుతూ రొప్పుతూ డాక్టర్ తూలి కుర్చీపైన పడి పోతాడు; రమభయంగా 'నాన్నా' అని అరుస్తూ పరుగెడుతుంది ముందుకి. తెర పడ్తుంది యీలోగా.)

---

# వా ర సు రా లు

## [ మూ డ వ అం కం ]

[ఎప్పటి స్థలమే. దాదాపు సంవత్సరం గడిచింది. షుమారు సాయంత్రం 4 గంటలౌతుంది.

ఇదివరకు గదిలో అవుపించే డాక్టర్ల కుపకరించే పరికరాలుండవు-యిప్పుడు. టేబిలుమీద 'ఫ్లవర్ వేజ్' పుస్తకాలు, పత్రికలు చక్కగ అమర్చబడి వుంటాయి.

తెరలేచేసరికి రమ ఎంబ్రాయిడరీ పనిచేస్తూ కూర్చుని వుంటుంది, వకకుర్చీలో. రమ చక్కగా ముస్తాబయి వుంటుంది. రాధమ్మ ప్రవేశం రెండుకప్పుల కాఫీతో.]

రాధమ్మ : (రెండుకప్పులను బల్లపైన పెడుతూ, కూర్చుని) ఇదిగో కాఫీ! పంచదార తక్కువగానేవేసి తెచ్చాలే. (ఓ కప్పు ముందు పెడుతుంది.)

రమ : అక్కడుండనీ అత్తయ్యా!

రాధ : హాయిగా ఏడూటీకో పోదామంటే నామాట విన్నావు కాదు గదా ...వుడకపోత చూడు ఎట్లావుందో! మీనాన్నే బ్రతికివుంటే, యిట్లా యిక్కడ కూర్చుని వుండేవాళ్ళమా?

రమ : నాకిక్కడే హాయిగావుంది, నేనెక్కడికీ పోలేను.

రాధ : ఎవరితోటీ మాటా మంచీ లేకుండా, సన్యాసిని లాగ యిదేం జీవితమే మాఅమ్మా! కొన్నాళ్ళకి మతికూడా పోతుంది నీకు.

రమ : నాకిష్టంలేని వాళ్ళతో వెళ్ళి కబుర్లు చెప్పుకుంటూ కూర్చోమంటావా-అయితే.

రాధ : అదికాదే బోలెడు ఆస్తివుంది. ఏంచేసుకోను యిదంతా? ఏ క్లబ్‌కో, సినిమాకో, మధ్యమధ్య వెళ్తూంటే కూడదా, కాస్త కాలక్షేపం అన్నా అవుతుంది అంటున్నా.

రమ : (ఎంబ్రాయిడరీ పని ఆపి) ఏం? నీకిక్కడ బావుండ లేదా అత్తయ్యా?

రాధ : నాకేం? నిక్షేపంలావుంది. కృష్ణా, రామా, అనుకుంటూ కూర్చుంటే నారోజులు వెళ్ళిపోవా? సరే. ఆ కాఫీసంగతే మరచిపోయేవు. (లేచి, కుడివైపు కిటికీవద్దకువెళ్ళి బయటకుచూస్తూ వుంటుంది.)

బయట, గుంపులు గుంపులుగా ఎట్లా షికారుకు పోతున్నారో చూడు బీచికి జనమంతా!

రమ : నీకు వెళ్ళాలనివుంటే నడు అత్తయ్యా—— నేనూ సాయంవస్తా.

రాధ : అక్కరలేదు. నాకెందుకు షికార్లు! (ఆగి) ఒక్కసంగతి చెబుతా! కోపం తెచ్చుకోవుగదా?

రమ : చెప్పు ఏమిటో? కోపం వచ్చి చాలా కాలమైంది.

రాధ : నేను సుందరాన్ని చూసేను రమా! (రమ నిశ్శబ్దంగా. కాఫీ గ్లాసుబల్లపైన వుంచి రాధవైపే చూస్తూంటుంది,

శూన్యంగా) నిన్న. వాళ్ళక్కయ్యగారింట్లో ఆకస్మికంగా కల్సుకున్నా. బొంబాయినుంచి మొన్నేవచ్చేడట ఆతను. అంతా పూర్వంలానే వున్నాడు. కొద్దిగా చిక్కిపోయే డనుకో. ముఖంలో ఏదో విచారం! బొంబాయిలో అత నేమీ సంపాదించి నట్లు కన్పించదు. ఆతని మాటల్ని బట్టి చూస్తే (రమ మౌనం గ్రహించి) వింటూన్నావా రమా!

రమ : వింటూన్నా.

రాధ : (ధైర్యం పుంజుకొని) నిన్ను గురించి ఎన్నో ప్రశ్నలు వేసేడు రమా!

రమ : ఇక ఆగు అత్తయ్యా (తిరిగి ఎంబ్రాయిడరీచేసుకుంటూం టుంది)

రాధ : (నన్ను మాట్లాడనీ రమా) నాచేత అతనొకకబురు పంపించేడు. నీ కంద జేస్తానని నాచేత వాగ్దానం కూడా చేయించుకున్నాడు రమా!

రమ : (కొంచెంకోపంగా) నీ వాగ్దానాలు నాకనవసరం!

రాధ : (ఒప్పించ యత్నిస్తూ) రమా! నిన్నాతను చూడాలని ప్రాధేయ పడుతున్నాడు. నువ్వు సరిగా అర్థంచేసుకోలేదని బాధపడుతున్నా డాతను, పాపం.

రమ : ఇటువంటి కబురు ఎట్లా తీసుకు రాగలిగేవు అత్తయ్యా! నన్నాతను మోసగించిన రాత్రి నువ్వుకూడా నాతోనే వున్నావుగా!

రాధ : ఆతను చెప్పేది వింటే.... ఆతనట్లా ఎందుకు చేసేదో అర్థంఅవుతుంది రమా! నీ మంచికోసమే—

రమ : (అడ్డొచ్చి) నిన్నుమళ్ళా నమ్మించాడని తెలుస్తోనేవుంది నీ మాటలవల్ల.

రాధ : నువ్వు ఏమైనా అనుకో రమా! ఆతన్ని వకసారిచూసేక అభిప్రాయ బేధాలు అన్నీపోయి మీరిద్దరూ సౌఖ్యంగా వుంటారని నా విశ్వాసం.

రమ : ఇక ఆగు అత్తయ్యా! నేనెవర్నీ చూడను.

(బయట తలుపు కొడుతూన్న శబ్దం.)

రాధ : (ఖంగారుగ) ఓయి....భగవాన్....(లేచి నిలబడుతుంది.)

రమ . (ఎంబ్రాయిడరీఆపి) ఎవరది! (రాధవైపు చూస్తుంది)

రాధ : (బ్రతిమాల్తూ) నామాట విను రమా! ఆతన్ని....

(తిరిగి, బయట తలుపు తడ్తూన్న శబ్దం.)

రమ : (క్రోధంగా) ఎంతపని చేసేవు అత్తయ్యా!

రాధ : తప్పేఅనుకో! నీ సౌఖ్యంకోసం చేయక తప్పిందికాదు. ఒక్కసారి ఆతన్ని చూడు రమా! నా మాట విను యీ వక్కసారికి....

రమ : (నిశితంగా) తలుపుదగ్గిరకి వెళ్ళి నే నింట్లో లేనని చెప్పి పంపించెయ్యి ఆతన్ని.

రాధ : రమా—

రమ : అవును నే నింట్లో లేనని చెప్పు. (రాధమ్మ లేచి కుడి వైపుకు వెడుతుంది. కుడివింగ్‌కు అవతలనుంచి.)

సుంద : నమస్కారం. రాధమ్మగారూ ! చాలారోజులయ్యింది... మీయింటికివచ్చి....

(ఈస్వరం విని రమ మరీ గంభీరంగా వుంటుంది.)

రాధ : రమ యింట్లో లేదు సుందరం.

సుంద : ఓ ... అట్లానా ! నా కబురు అందజేసారుకదూ !

రాధ : అందజేసేను, కాని రమ యింట్లో లేదు.

(రమ కుర్చీలోంచి లేచి నిలబడుతుంది.)

సుంద : ఓ.... అట్లానా.... అర్థమైంది.

రమ : (గట్టిగా పిలుస్తూ) లోపలికిరా సుందర్....

సుంద : (గబగబ లోపలికొచ్చి) నమస్తే రమా!

రమ : నమస్కారం!

సుంద : అరగంటనుంచి బయట నిలబడి, ఏ కిటికీలోంచి అయినా నువ్వగుపిస్తావేమో అనిచూస్తున్నా. నేనిట్లారావడం నీకు కష్టంగా లేదు కదా!

రమ : మీరు రాకుండా వుంటే బావుండేది.

సుంద : నేను మీ అత్తయ్యతో కబురంపా కూడా ! అందలేదూ?

రమ : అందింది కాని అర్థంకాలేదు.

సుంద : అర్థంకాక పోవడానికేముంది? నిన్ను నేను మరచి పోలేదురమా! మరచి పోలేకుండా వున్నా.

రమ : నిష్కల్మషంగా నయినా నాతో మాట్లాడక పోతే, మన మాటలవల్ల ప్రయోజనం వుండదు.

సుంద : మనం కూర్చొని మాట్లాడుకో కూడదూ?

రమ : అనవసరం,

సుంద : మనం మళ్ళీ మిత్రులం కాకూడదూ ?

రమ : ఇప్పుడు శత్రువులం కాముగా.

సుంద : ఇది వినడానికి నాకెంత ఆనందంగా వుందో చెప్పలేను రమా !

రమ : ఇది చెప్పడానికేనా యింత దూరంవచ్చేరు.

సుంద : ఆనాడు నిన్ను కల్సుకోకుండానే వెళ్ళాల్సొచ్చిన పరిస్థితులను నువ్వర్థం చేసుకోవాలని కోరుతున్నా రమా! మీనాన్నగారి నుంచి నిన్ను విడదీయటం నా కోరిక కాదు మీ యిద్దరిమధ్య విభేదాలు రావటం నాకిష్టం కాదు. నావల్ల నువ్వు ఆస్తికూడా పోగొట్టుకోడం——

రమ : మా నాన్నగారు వారి ఆస్తినంతా నాకే ఇచ్చేరు నిన్ను పరీక్షించడానికి ఊరకే అన్నారట్లా ఆనాడు.

సుంద : ఉద్యోగంకోసం ఆరాత్రే నేను బొంబాయి వెళ్ళిపోయేను—అది గ్రహించలేక.

రమ : (చిరునవ్వుతో) అవును. గ్రహించలేక పోయేరు.

సుంద : నావుద్దేశ్యం ఏమిటో తెలుసా రమా....

రమ : ఈసంవత్సరమునుంచీ నేను చేసేదేమీ లేదు. మీవుద్దేశం యింకా తెలీదా! మనం మాట్లాడుకోవలసింది కూడా యింకేమీలేదు.

సుంద : (దెబ్బతిన్నట్లు) కాని నేను బొంబాయినుంచి నిన్ను చూడాలని వచ్చా రమా... యీకాస్త నువ్వు అర్థం చేసుకోవాలని....

రమ :(అడ్డొచ్చి) చాలా ఆలస్యంగా వచ్చారు,

సుంద : (నిస్పృహతో) కాదు. రమా! ఎన్నటికీ ఆలస్యం కాదు. ఎన్నాళ్ళ క్రితమో వచ్చి వుండేవాడిని; కాని అట్లా రావడానికి చార్జీలుకూడా ఎంతమందినో ముష్టెత్త పలసి వచ్చేది. ఆఖరికి చార్జీలు ఎంతో కష్టపడి సంపాదించాను. ఎట్లాగో యిక్కడికి రాగల్గేను కనక, నన్ను కాస్త శాంతంగా, అర్థంచేసుకో ప్రయత్నించు రమా! (రమ అతన్ని పరిశీలనగా చూస్తుంది) నామాటలు నాలుగూ విను....(ఆమె ముఖంలోని కళవళిక మారదు) నామాట లన్నీ ఆసాంతం విని, నీకిష్టంలేకపోతే నన్ను పంపిం చెయ్యి.

రమ : ఏమిటి మీరు చెప్పదలచుకున్నది ... చెప్పండి....
(సుందరం చిన్న నిట్టూర్పు వదుల్తాడు )

సుంద : చాలావుంది రమా ... చాలావుంది.... కాస్త కూర్చో వూ....

రమ : సరే చెప్పండి· (కూర్చుంటుంది. సుందరంకూడా కూర్చుం టాడు. రమ 'ఏమిటో చెప్పండి' అన్నట్లు చూడటం ఆతన్ని తిరిగి మాట్లాడ ప్రేరేపిస్తుంది.)

సుంద : (కిటికీవైపు చూపుతూ) ఎన్నో చాలా మాట్లాడాలని అనుకున్నా.... ఆబయట నిలబడి! కాని నీఎదటకొచ్చి కూర్చుంటే ఏం మాట్లాడాలో తెలియడం లేదు, రమా, నువ్వెంతగా మారిపోయేవు! ఇదివరకటికంటె కూడా చాలా అందంగా వున్నావిప్పుడు.

రమ : మాట్లాడదు, కళ్ళెత్తి ఆతన్నిచూసి, దృష్టిని టేబిలు వైపుకు త్రిప్పేస్తుంది.)

సుంద : నీలో చిత్తస్థైర్యంకూడా చాలా చూస్తున్నా!

రమ : అందుకనే ప్రశాంతమైన యీ ఏకాంత వాసం.

సుంద : ఈ అందమైన భవంతిలో యిలా వంటరిగా జీవించ గల్గిన నువ్వు చాలా అదృష్టవంతురాలవు రమా!

రమ : నిజంగానే అలాఅనుకుంటున్నారా మీరు?

సుంద : నిజం! ధనం, రక్షణ, హోదా అన్నీ వున్నాయినీకు. పెళ్ళిచేసుకోక పోవడంలో ఆశ్చర్యమేముంది? పెళ్ళివల్ల ఇంక వచ్చేదేముంది?

రమ :అవును. నాకిక కావలసినదేముంది!

సుంద : నేను నీకివ్వగలిగినది చాలా స్వల్పం రమా! నాప్రేమ తప్ప మరేమీ యివ్వలేని దరిద్రుణ్ణి నేను!

రమ : ఒకనాడు అదే పదివేలు,

సుంద : నిన్నెంతగానో ప్రేమించేను కనకనే ఆనాడు తిరిగి రాలేక పోయేను. నేను తిరిగి రావడంవల్ల నీకు హానే కాని ప్రయోజనం శూన్యం— రమా!

రమ : ఇందుకేనా మీరువచ్చింది యిప్పుడు?

సుంద : నన్నర్థం చేసుకో రమా! నేనుచేసినపని చాలా నీచంగా కనుపిస్తుంది. నాకు తెల్సును. నన్నర్థం చేసుకోమని అందుకే ప్రాధేయపడటం. నీబలహీనతను నే నాధారం చేసుకుని, ప్రోత్సహించి నిన్ను నాశనం చేయలేక

పోయేను, నిన్నానాడు ప్రోత్సహించి మీనాన్నగారి ఆస్తి నీకుచెందకుండా చేయడం నా కిష్టంలేక పోయింది. నీకోసమే - నీభవిష్యత్ కోసమే అన్నాడు నేను రాలేదు. నా దృష్టిలో చూడు రమా!

రమ : ప్రయత్నిస్తాను.

సుంద : (ఆనందంగ) ఆలోచించురమా! మీ అత్తయ్య అనుకున్నట్లు నువ్వు మూర్ఖురాలివి కాదు.

రమ : అత్తయ్య నన్ను బాగా ఎరగదు!

సుంద : రమా! నన్ను క్షమించేవుకదూ! నీకెంతకష్టం కలుగజేసేనో నేనెరుగుదును,

రమ : (జాలిగ తలత్రిప్పుతుంది)

సుంద : మనమిప్పుడు స్వతంత్రులం రమా!

రమ : ఎట్లా?

సుంద : మనమధ్య ఏ ఆటంకమూ లేదు.

రమ : నన్ను నువ్వింకా ప్రేమిస్తున్నావని అర్థం చేసుకోవాలా నేను.

సుంద : చెప్పడానికి సాహసం చాలితే.

రమ : ఎందుకు చాలదూ!

సుంద : నన్నునమ్ముతావో నమ్మవో అని సంశయిస్తున్నా.

రమ : ఒకసారి నమ్మలేదూ?

సుంద : నిన్ను నేను ప్రేమించడం అప్పుడూ నిజమే; యిప్పుడూ నిజమే. నేనెన్నడూ మారలేదు, నువ్వూ మారలేదని ఏదో చెబుతోంది నాకు.

రమ : ఏమిటది?

సుంద : నాతో మాట్లాడగల్గిన నీ ఓర్పు! నిన్ను నేను పూర్తిగా అర్థం చేసుకోగలను రమా!

రమ : చేసుకుంటారనే నేనూ ఆశిస్తున్నా.

సుంద : నువ్వు నన్ను ప్రేమించకుండా వుండలేవు రమా! అది నీ నైజంలోనేవుంది.

రమ : నిజమే సుందర్!

సుంద : (కుర్చీని ఆమెకు దగ్గరగా లాక్కుని, కొంచెం ధైర్యంగ) అయితే కాలయాపన చెయ్యకుండా మిగిలిన జీవితాన్నన్నా మనం సౌఖ్యంగా గడుపుదాం రమా!

రమ : ఎట్లాగ?

సుంద : (ఆగి) వచ్చేవారమో, పైవారమో మనం పెళ్ళి చేసుకుందాం రమా!

రమ : నీ కిష్టమేనా.

సుంద : ఇష్టమూ! ప్రపంచంలో నాఅంత అదృష్టవంతుడుండదిక.

రమ : (చేతిలోని రుమాలును తొడలపై పెట్టుకొని మడుస్తూ) ఎప్పుడయితే బావుంటుందని?

సుంద : (లేస్తూ) ఓహో! రమా! అయితే నీకు అంగీకారమేనన్న మాట.

రమ : ఎన్నోసార్లు నువ్వు చెప్పిన ఆ పల్లెటూరిని గురించి ఆలోచించా సుందర్. మీ మిత్రుడేమయ్యాడు ?

సుంద : నీ కిష్టమైతే అక్కడే చేసుకుందాం రమా! ఇంకా అక్కడే వున్నారాయన.

రమ : ఇదివరకు వున్నంత ఆదుర్దా నీలో లేదు సుందర్!

సుంద : ఎందుకు లేదు రమా! కావలిస్తే యివ్వేళనే చేసేసుకుందాం. ఇవ్వేళనే....సరేనా.

రమ : (ఆలోచిస్తూ) ... ఇవ్వేళనే?....అవును. ఇవ్వేళనే.

సుంద : (ఆమెని దగ్గరకి తీసుకుంటూ) మరి ఇప్పుడే బయలుదేరి వెడదాం....ఏం....సిద్ధమేనా నువ్వు....

రమ : (వదిలించుకుని దూరంగా జరిగి) పెట్టెలు అవీ సర్దుకోడానికి కొంచెం 'టైం' కూడా యివ్వవేమిటి!

సుంద : అవును. మరచిపోయా అసలు వాటిసంగతే.

రమ : నీ పెట్టెలు ఎక్కడ ?

సుంద : మా అక్కగారింట్లో; మనం వెళ్ళేప్పుడు కారు నటు తిప్పి, తీసుకోవచ్చు.

రమ : ఒద్దు. ఇప్పుడే వెళ్ళి తీసుకొచ్చేస్తే బావుంటుంది. నువ్వు వెళ్ళి, వాటిని తీసుకుని త్వరగా రాకూడదూ?

సుంద : ఓ ఎట్లాగైనాసరే. ఒక్కక్షణంలో వాటితో యిక్కడొచ్చివాలనూ!

రమ : నీ బంగారపు గుండీల సంగతి గుర్తుందా సుందర్!

సుంద : ఓ గుండీలా ! నువ్వు లక్నోలో కొన్నవి కదూ! ఏం?

రమ : అవి యిస్తా వుండు. మళ్ళీ ఆనక మరచి పోతాం. (ఎడమ వైపుకి వెళ్ళి 'అత్తయ్యా, అత్తయ్యా' అని పిలుస్తుంది. సుందర్‌వైపు తిరిగి) మనం రెండుగంటల్లో శాస్త్రిగారి యింట్లో వుంటాం కదూ!

సుంద : (వాచీ చూచుకుంటూ) ఓ పావుగంట అటుయిటుగ.

రమ : ఇప్పుడేవస్తా (వెళ్ళబోతూంటే రాధమ్మ వస్తుంది ఎడమ నుంచి) నీకు తెలవదు....నేనే తెచ్చుకుంటాలే. (వెళ్ళి పోతుంది.)

రాధ : (సుందర్‌ని చూస్తూ) ఏమిటది?

సుంద : ఆ....నాకు బహుమతి....బంగారపు గుండీలు.

రాధ : ఓ ఏమయ్యింది? ఏమంది?

సుంద : మేం పెళ్ళిచేసుకో బోతున్నాం రాధమ్మగారూ! ఇంకా స్నేపటిలోనే వెళ్ళిపోతున్నాం. మీ శ్రమకి నా ధన్యవాదాలు ... మీ ఋణం నే నెట్లా —

రాధ : ఆ....నేను పడ్డశ్రమ ఫలించింది.... అదేచాలు మారమ పెళ్ళికూతురు అవుతోందన్నమాట.

(చేతిలో చిన్నముఖమల్ పెట్టెతో రమ తిరిగివస్తుంది).

రాధ : (రమను దగ్గరకి తీసుకుని) నా పిచ్చిరమా!

రమ : (రాధమ్మని వదిలించుకుని సుందర్‌వైపు తిరిగి) ఇదిగో సుందర్.

సుంద : (అందుకొని) Thanks. (తెరచి చూచి) ఓబ్యూటిఫుల్' రమా! నేనెన్నడూ యింత అందమైన గుండీలవి

చూ సెరగను. అన్నట్లు టైం అవుతోంది, నేవెళ్ళి త్వరగా వచ్చేస్తాను.

రమ : ఎంత సేపట్లో ?

సుంద : కొన్నిక్షణాల్లో రమా ! నే వచ్చేసరికి సిద్ధంగా వుండు నువుమాత్రం.

రమ : అట్లాగే.

(సుందర్ కుడివైపుకి వెళ్ళిపోతాడు.)

రాధ : ఇట్లా అవుతుందని నా కెన్నడో తెలుసు రమా ! నువ్వు అనుకోలేదు కదూ?

రమ : లేదు. (కుడివైపుకు వెళ్ళి, వీథితలుపు కిటికీరెక్కలు మూస్తుంది)

రాధ : కొద్దిగా చలిగాలివేస్తోంది....ఇంకా చాలా వ్యవధివుంది ఆతను రావడానికి.

(తిరిగి వచ్చి ఎంబ్రాయిడరీ అల్లుతూ కూర్చుంటుంది.)

రాధ : లేచి బట్టలు అవీ సర్దుకొని ముస్తాబవు ... అతను వొచ్చేస్తాడు.

రమ : ఈకాస్త పూర్తిచెయ్యనీ.

రాధ : (దగ్గిరకొస్తూ) తర్వాత చేసుకోవచ్చులే. దానికేం తీరుబడే వుండదు కాబోల్నిక. లే, లేచి బట్టలూ అవ్వీ మార్చుకోమరి.

రమ : కాదు. ఇది ఇప్పుడే పూర్తిచేసెయ్యాలి, లేకపోతే నా జన్మలో చెయ్యలేనిక.

రాధ: రా....వక్కసారి అవతల గదిలోకి వచ్చి వెళ్ళిపో.... బట్టలు మార్చుకొని.

రమ: కాస్తకూర్చో అత్తయ్యా.

రాధ: కాదు....మాటే....

రమ: (గంభీరంగ)నువ్వు కూర్చో అత్తయ్యా.

రాధ: సుందరం వచ్చేస్తాడు రమా! ఈపాటికి తిరిగి వస్తూంటాడు కూడాను.

రమ: వస్తే నిలబడతాడు. నిలబడనీ.

రాధ: అదేమిటే!

రమ: అన్నీ పాతమాటలే.... పాతఅబద్ధాలే! అతని కుళ్ళితాన్ని కనిపెట్టలేనంత మూర్ఖురాల్ని అనుకున్నాడు కాబోల్ను. అతనూ బుద్ధిహీనుడు, నేనుకాదు.

రాధ: (నిశ్చేష్టురాలై) రమా....ఏమిటిది.... ఏమిటి నువ్వు మాట్లాడేది?

రమ: (కుట్టుపని ఆపి, ఎదురుగా చూస్తూ) అతని దురాశకి మితంలేకుండా వుంది. మొదటిసారి వచ్చినప్పుడు నా ఆస్తినే కోరేడు. ఇప్పుడు నాప్రేమనుకూడాను. పొరబాటు చేసేడతను. మళ్ళీ యీయింటికి మళ్ళా రాకుండా గుణపాఠం నేర్పాలి!

రాధ: రమా, నువ్వేం చేస్తున్నావో తెలుస్తోందా నీకు.

రమ: ఎందుకు తెలియదు. బాగానే తెల్సు.

రాధ ; పాపం, ఆసుందరం....

రమ : అత్తయ్యా! మరోసారి అతనిపేరు ఎత్తేవంటే నేనీ యింట్లో వుండటం నీకిష్టంలేదని అనుకోవాల్సి వస్తుంది,

రాధ : రమా !

రమ : నే నీయిల్లువదలి వెళ్ళిపోడానికి చాలా తేలికమార్గం అది.

రాధ : రమా! నువ్వేనా యింత క్రూరంగా మాట్లాడేది.

రమ : అవును నేనే, మీలాంటి పెద్దలు నేర్పిందేయిది.

రాధ : (ఆగి) కాస్త ఆలోచించి మరీ చెయ్యి రమా!

రమ : ఇక ఆలోచించడానికి ఏమీలేదత్తయ్యా. నువ్వెళ్ళి భోజనం సంగతి చూడొచ్చు.

(దూరంనుంచి కారుహారన్ చప్పుడు, రమ కదలక అట్లానే కూర్చుని వుంటుంది. రాధమ్మ రమ ముఖం వైపు చూస్తుంది. రమ ఏమీ ఎరగనట్లు ఎంబ్రాయిడరీ అల్లుతూ వుంటుంది. రెండుక్షణాల తర్వాత వీధితలుపు తడుతూన్న శబ్దము. రాధమ్మ వులిక్కిపడి కుడివైపు వెళ్ళబోతుంది.)

రమ : (తలవంచుకునే) అది నాకోసం అత్తయ్యా! నువ్వు నీపని చూసుకోవచ్చు-వంటింట్లో!

[రాధమ్మ తిరిగి ఎడమవైపుకు వెళ్ళ బోతుంది. రమ శూన్యంలోకి చూస్తూ వుంటుంది, తిరిగి తలుపుతట్టిన శబ్దం. దూరంగానే "రమా....రమా....నేను రమా" అని సుందర్ కేకలతో తలుపు చప్పుడు.]

రమ : నాకూ్కడా వడ్డించు అత్తయ్యా, నేను వస్తున్నా అత నట్లాగే తలుపు కొడ్తూంటాడు· కొట్టనీ! (ఆగిపోయిన రాధమ్మ ఎడమవైపుకి వెళ్ళిపోతుంది)

[రమ కుర్చీలోంచి లేచి, ఎంబ్రాయిడరీ దారం తెంచి, వక్కసారి కుడివైపు జాలిగచూచి, హారికేన్ దీపం వెలిగిస్తుంది. తిరిగి "రమా....రమా నేను రమా సుం దర్ని" అని కేకలు తలుపు చప్పుడుతో.

రమ మౌనంగానే, దీపాన్ని తగ్గించి చేత్తో తీసుకొని ఎడమవైపుకు వెళ్ళిపోతూండగా, 'రమా' రమా నేను రమా,. "అనికేకలు. రమ అదృశ్యమయి పోతూండగా ఎలెక్ట్రిక్ దీపం ఆరిపోతుంది.]

[తెరజారిపోతుంది.]